# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 30, ఆగష్టు 2024 | 16 పేజీలు




## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవ్వాలి

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి

16వ పేజీలో...

2 లో..



### హిందీ సినీ నటి జత్వాని టార్చర్‌లో ఐపీఎస్ అధికారిదే..

# కీలకపాత్ర

**ఆ అధికారి జిల్లాలో ఎస్పీగా వెలగపెట్టినప్పుడూ అవే ఆరోపణలు**

**ఎక్కడున్నా అధికార పార్టీతో అబాసుపాలు కావడం అయనకు పరిపాటి**

ఖమ్మంబ్యూరో, ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్‌లో ముంబాయి సినీ నటి కాదంబరీ జత్వానీని వేదించి, హింసించి, అక్రమంగా నిర్బదించిన కేసులో ప్రధాన సూత్రదారుడైన సీనియర్ ఐపిఎస్ అధికారి, మరో సీనియర్ ఐపిఎస్ అధికారి కొన్నెళ్ల క్రితం ఖమ్మంజిల్లాలో ఎస్పీగా పనిచేశారు. వీరిలో సీతారాముడు నామదేయుడు ఒకరైతే టాటా అనే మరో అధికారి ఉండటం గమనార్హం. ప్రధానంగా ఈ సీనియర్ ఐపిఎస్ అధికారి ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నేతల పెద్దలతో అంటగాగి ఈ జిల్లాలో అనతికాలంలోనే కేంద్రబిందువుగా మారారు. అధికార పార్టీ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, నేతలతో అంటగాగి విపక్ష పార్టీల కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేవారు. ఉన్నత చదువులు చదువుకొన్నప్పటికి అతనిలో ఆ స్థాయిలో చైతన్యం లేదు. జిల్లాలో అధికార పార్టీతో పెవికాల్ బంధంతో ఇష్టానుసారంగా వ్యవహరించేవారు. మద్రాస్ కేంద్రంగా కొందరు సినీ నటులను,యాంకర్లను ఖమ్మంకు తీసుకువచ్చి విహరయాత్రలతో జల్సా చేసేవారు. ప్రధానంగా ఆయా నటులతో కలిసి భద్రాచలం ఏజెన్సీ ప్రాంతమైన చింతూరు, సిలేరు తదితర ప్రాంతాల్లో విహరయాత్రలు చేసేవారు. సినీ దర్శకుడు జంద్యాలతో ఉన్న సామాజిక అనుబంధాన్ని ఉపయోగించుకుని జిల్లా కేంద్రమైన ఖమ్మానికి సినీ నటులను తీసుకువచ్చేవారు. ఇక్కడే వ్యాపార వేత్తలు,బడాబాబులతో కలిసి సినీ నటులతో విజ్ఞతను మరిచి ఇష్టానుసారంగా

# పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు

చర్ల, ప్రభాతవార్త :
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా, కాంకేర్ సరిహద్దులోని మాద్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమయ్యారన్న సమాచారంతో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, బీఎస్‌ఎఫ్ సంయుక్త బృందాలు యాంటీ నక్సల్ పెట్రోలింగ్ శోధనకు బయలుదేరగా గురువారం ఉదయం సుమారు 8 గంటల ప్రాంతంలో మావోయిస్టులు తారస పడడంతో బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయని నారాయణపూర్ జిల్లా ఎస్పీ ప్రభాత్‌కుమార్ నిర్ధారించారు.

- ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలు లభ్యం
- భారీగా సామాగ్రి స్వాధీనం

## మావోయిస్టు అగ్రనేత మున్షీజెట్టీ అరెస్ట్

ఇతని తలపై రూ.24లక్షల రివార్డు



2వ పేజీలో...



16వ పేజీలో...

## విషజ్వరాలు సోకి ఒక్క ప్రాణం కూడా పోకూడదు

- సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జ్వరాలతో వచ్చే ప్రతి ఒక్కరికీ రక్త పరీక్షలు నిర్వహించాలి : మంత్రి దామోదర రాజనర్సింహా



16వ పేజీలో...

## విధుల పట్ల నిర్లక్ష్యం తగదు

- త్వరలో డయాలసిస్ యూనిట్‌ను అందుబాటులోకి తెస్తాం
- రూ.79.40 లక్షలతో ఆస్పత్రి ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభిస్తాం
- ఎమ్మెల్యే కూనంనేని

### ప్రభుత్వాసుపత్రికి

# సుస్తి





2 లో..

# హిందీ సినీ నటి జత్వాని టార్చర్‌లో ఐపిఎస్ అధికారిదే కీలకపాత్ర

**(మొదటి పేజీ తరువాయి..)**

వ్యవహరించేవారు. దర్శకుడు జంధ్యాలకు సినీ ఇండస్ట్రీలోనే మంచి పేరు ఉంది. ఆయనతో సాన్నిహిత్యాన్ని పెంచుకొని సాంస్కృతిక కార్యక్రమాలు పేరుతో నటులను జిల్లాకు రపించేవారు. జిల్లా ప్రజలకు అనుమానం రాకుండా కొందరు బడాబాబులతో సేవా సంస్థను ఏర్పాటు చేయించారు. ఆ సేవా సంస్థ ముసుగులో అద్దదారుల్లో కార్యక్రమాలు నిర్వహించేవారు. తెలంగాణ ఉద్యమ సమయం లో సైతం ఉస్మానియా యూనివర్సిటీపై తమ బలగాలతో వెళ్లి విద్యార్థులను ఉద్యమకారులను చితకకొట్టిన ఘనత ఆయనది. రాష్ట్రం విడిపోయాక ఆంధ్రాపాలకుల సంబంధాలతో ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌ను ఉపయోగించుకుని బదిలీపై వెళ్లారు. అక్కడ కీలకమైన పదవులు నిర్వహిస్తూనే అధికార పార్టీకి ఖమ్మం జిల్లాలో ఎస్పీ చేసిన సమయంలో వ్యవహరించిన మాదిరిగానే ఉన్నత స్థాయి పదవుల్లో ఉండి అధికార పార్టీకి మెప్పుగా మారిపోయారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమైన విజయవాడలో ఓ పారిశ్రామిక వేత్త కుమారుడికి సినీ నటి జత్వానికి మధ్య ప్రేమాయణం సాగింది. ఆ ప్రేమ కాస్త ముదిరి పెళ్లి వరకు రావడంతో ఈ సీనియర్ ఐపిఎస్ అధికారి ముంబాయి నుంచి సినీ నటిజత్వానిని, వారి తల్లిదండ్రులను విజయవాడకు పిలిపించి తీవ్ర నిర్బంధానికి గురిచేసి చివరకు చేయని నేరానికి 16రోజులు జైలుకు సైతం పంపారు. దీంతో ప్రస్తుత ఆంధ్ర ప్రభుత్వం ఈ సంఘటన వెలుగుతీసి ఆయన ఎక్కడెక్కడ పనిచేశారు. వారి చరిత్రను సైతం వెలికితీసే పనిలో పడ్డారు. ఖమ్మం జిల్లాలో నక్సలైట్ల ఏరివేత పేరుతో గిరిజన గూడాలపై దాడులు చేయించి అనేక మంది ఆదివాసీలను జైళ్లకు పంపిన ఘనమైన చరిత్ర ఆయనకు ఉండటం గమనార్హం. ఆంధ్రాలో ఆయన సినీ నటిని వేధించిన కేసులో తప్పుడు కేసులు మోపి ఆయన పేరు బయటకు రావడంతో జిల్లా వ్యాప్తంగా ఆ అధికారి చర్చనీయాంశమైపో యారు. అతని వయస్సు పెరిగినా, ఉన్నత స్థాయి పదవులు పొందినా, తాను ఉన్నత స్థాయి అధికారి అయిన విషయం మరిచి వ్యవహరించడం పట్ల జిల్లాలో ఆయన వ్యవహారంపై చర్చోపచర్చలు సాగుతున్నాయి.

# పోలీసులకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు

**(మొదటి పేజీ తరువాయి..)**

కాల్పుల అనంతరం సంఘటన స్థలంలో శోధించగా ముగ్గురు మహిళా నక్సలేట్ మృతదేహాలు లభ్యమయ్యాయని వెల్లడించారు. అదేవిధంగా పెద్ద ఎత్తున ఆయుధాలతో సహా నక్సల్స్‌కు సంబంధించిన సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సైనికులదరూ సురక్షితంగా ఉన్నారని, శోధన ఆపరేషన్ జరుగుతోందని, ప్రచారం పూర్తయిన తరువాత వివరణాత్మక సమాచారం విడుదల చేయబడుతుందని ఎస్పీ వెల్లడించారు.

# ప్రభుత్వాసుపత్రికి సుస్తి



- ప్రమాద ఘంటికలు మోగిస్తున్న పాతభవనం
- నిలిచిపోయిన ఆపరేషన్లు అత్యవసరవైద్యం
- వందపడకల ఆసుపత్రిగా మారినా సేవల్లో మృగ్యం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రోగులు,వైద్యులు
- కొత్తభవనాన్ని త్వరితంగా పూర్తిచేయాలని డిమాండ్

**మధిర ప్రాంతానికి తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన స్థానం ఉన్నట్లుగానే ఈప్రాంతంలో ప్రజలకు సర్కారిదవాఖానా గా సుమారు ఆరుదశాబ్దాలుగా సేవలందిస్తున్న సామాజిక ఆరోగ్యకేంద్రం వైద్యపరిభాషలో అనారోగ్యానికి గురైంది...ఏనాడో కట్టిన భవన కట్టడం శిథిలంగా మారుతూ ప్రమాదఘంటికల హెచ్చరికల రూపంలో తన నిస్సాయతను వెల్లడిస్తున్నది... నియోజకవర్గానికి పెద్దాసుపత్రిగా ఉన్న ఈదవాఖానాలో సేవలు నామమాత్రానికి పరిమితం కాగా చికిత్స కోసం ఉంటే ఎప్పుడు పెచ్చులూడి ప్రాణం పోతుందా అన్నరీతిలో ఆసుపత్రి పరిస్థితి మారింది. ఎందరికో ప్రాణదానాన్ని, మరెందరినో జన్మను,పునర్జన్మనిచ్చేందుకు దోహదపడిన శస్త్రచికిత్సగది (ఆపరేషన్ థియేటర్) మూడెళ్ళక్రితం అర్థరాత్రి సమయంలో పైకప్పు కూలడంతో ఆసుపత్రిలో సర్జరీలు లేని పరిస్థితి.సిహెచ్‌సి నుండి వందపడకల ఆసుపత్రిగా మార్పుచెందిన వైద్యులు,సిబ్బంది కేటాయింపులు జరిగినా, రోగులకు మాత్రం పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందడం లేదన్న ఆరోపణలున్నాయి.**

మధిర, ప్రభాతవార్త

రోగులకు వైద్యసేవలందించి వారికి స్వస్థత చేకూర్చే ఆసుపత్రి శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో చెప్పకనే చెప్పేలా అప్పుడప్పు ుడు కూలుతూ తన నిస్సాహయతను వెల్లడిస్తున్నది. ఈక్రమంలోనే ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ పైకప్పు, ఇతర విభాగాలలోని గదుల స్లాబుల పెళ్ళులు కూలి థియేటర్‌లో ఉన్న శస్త్రచికిత్స పరికరాలు,బెడ్‌లు,ఫ్యాన్‌లపై పడి పోతుండడంతో శస్త్రచికిత్స గదిని మూసేసి



మూడేళ్ళయింది. కాగా నైజాం కాలం నుండే పేరున్న ప్రభుత్వ ఆసుపత్రిగా సేవలందించిన మధిర ప్రభుత్వసామాజిక ఆరోగ్యకేంద్రం రోగులకు వైద్యసేవలను అందిస్తూ తనపేరును నిలుపుకుంటున్నది. 30 పడుకల ఆసుపత్రిగా ఉన్న మధిర సిహెచ్‌సి ని పూర్తిస్థాయిలో ఆధునికీకరించాలని, వంద పడుకల ఆసుపత్రిగా అభివృద్ధిచేయడంతో పాటు అన్ని రకాల వైద్యసేవలను దీనిలో అందుబాటులోకి తీసుకురావాలన్న ప్రజల ఆకాంక్షలమేరకు అన్నివసతులతో కూడిన ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగినా అది పూర్తయి వినియోగంలోకి రాని స్థితి.

వందపడకల ఆసుపత్రిగా వైద్యులు సిబ్బంది : సిహెచ్‌సి పరిధి నుండి వందపడకల ఆసుపత్రిగా మార్పు చెందిన తరువాత ఈ ఆసుపత్రికి వివిధ విభాగాలకు చెందిన వైద్యులను, పూర్తిస్థాయిలో సిబ్బందిని కేటాయించారు. అయినప్పటికీ పేరుమారినా పరిస్థితుల్లో మార్పులేకపోవడంతో కేటాయించిన వైద్యులు నామమాత్రపు విధులకే పరిమితం కావడం గమనార్హం.రోగులకు రిఫరల్ చేయడానికే ఆసుపత్రి : ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ఎందరున్నా, సిబ్బంది కేటాయింపులు జరిగినా ఓపి సేవలు మినహా ఏఇతర వైద్యం ప్రజలకు అందనిద్రాక్షగానే మారింది. సాధారణ పరిస్థితులు ఉన్నప్పుడే స్వస్థత చేకూర్చే సేవలు అందే పరిస్థితి నుండి నేడు కేవలం ఖమ్మం ఆసుపత్రికి రిఫర్ చేసేందుకు కేంద్రంగా మాత్రమే ఇక్కడ ఆసుపత్రి కొనసాగుతున్నదనేది సుస్పష్టం. వందపడకల ఆసుపత్రి పూర్తిచేయాలి : నియోజకవర్గ కేంద్రానికి తలమానికంగా మారడమే కాకుండా, పూర్తిస్థాయిలో వైద్యసేవలను ప్రజలకు అందించేందుకు నిర్మాణంలో ఉన్న వందపడకల ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# మావోయిస్టు అగ్రనేత మున్షీజెట్టీ అరెస్టు

**-ఇతని తలపై రూ.24లక్షల రివార్డు**

చర్ల, ప్రభాతవార్త :



నిషేధిత సీపీఐ మావోయిస్టు సంస్థకు చెందిన భయంకర మావోయిస్టు నేత వికాస్ అలియాస్ సైను ముస్షీ అరెస్టు చేయడంలో ఫర్సెగర్, ఛస్బల్ 13/ఈ కార్ప్స్ పోలీసులు సంయుక్తంగా చర్యలు తీసుకుని భారీ విజయం సాధించారు. ఇతనిపై ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం రూ.8లక్షలు, మహారాష్ట్ర ప్రభుత్వం రూ.16లక్షలు మొత్తంగా రూ.24లక్షల రివార్డును ఉంది. పోలీసు ఉన్నతాధికారులు తెలిపిన వివరాల ప్రకారం .... వికాస్ అలియస్ సైనుజెట్టి నిషేధిత మావోయిస్టు సంస్థకు చెందిన సౌత్ గఢ్చిరోలి డివిజన్ అహెరి దళం డీవీసీఎంగా పనిచేస్తూ మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా వ్యవహరించాడు. ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రాల్లో మావోయిస్టులు నిరంతరం దాడులు చేస్తూనే ఉన్నారు. ఒక రాష్ట్రంలో మావోయిస్టుల ఘటన జరిగిన తరువాత సులువుగా మరో రాష్ట్రంలో తలదాచుకుని భద్రతా బలగాలను దెబ్బతీసేందుకు, నక్సలైట్ల ఘటనలకు పాల్పడేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంటాడు. ఈ తరుణంలో మహారాష్ట్రలోని గఢ్చిరోలి అహెరి దళం యొక్క డీవీసీఎం అయినందున ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన సర్గూది నేషనల్ పార్క్ ఏరియా కమిటీ నాయకుడు చికిత్సలో సహకారాన్ని అందించారు. చికిత్స కోసం తీసుకెళ్తుండగా డీవీసీఎం వికాస్‌ను ఫర్సెఘడ్ పోలీసులు పట్టుకున్నారు. తీవ్ర అనారోగ్యంతో సరైన చికిత్స తరువాత అరెస్టు చేశారు. అరెస్టు అయిన మావోయిస్టు వద్దనుంచి రూ.80వేల నగదు, మావోయిస్టు యూనిఫాం, మావోయిస్టు సాహిత్యం, కరపత్రాలు, నోట్‌బుక్‌లు, మందులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

## నాడు కౌలుకు తీసుకొని నేడు మా భూమి అంటున్నారు

**విలేకరుల సమావేశంలో బాధితులు**

# మాభూమి మాకు చెందేలా న్యాయం చేయండి

కారేపల్లి, ఆగష్టు 29,, ప్రభాతవార్త :

కొన్ని సంవ్సరాల నుండి తమకు సంక్రమించిన వ్యవసాయ భూమిని నాడు కౌలుకు తీసుకొని నేడు మా భూమి అంటున్నారని, అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని మా భూమి మాకు ఇప్పించాలని కారేపల్లి గ్రామానికి చెందిన ఆదెర్ల వెంకయ్య కుటుంబ సభ్యులు కోరారు. గురువారం కారేపల్లి గ్రామంలోని సినిమా హాల్ సెంటర్లో ఎమ్మార్పీ ఎస్ గద్దె వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో



ఆదెర్ల వెంకటేష్, ఆదెర్ల లక్ష్మీనారాయణ తో పాటు కుటుంబ సభ్యులు మాట్లాడారు 1955,70 సంవత్సరాల నుండి ఆదెర్ల వెంకయ్య పేరుతో 329ఇ లో 2 ఎకరాలు, 329ఈ సర్వేనెంబర్ లో 2 ఎకరాలు 14 కుంటల భూమి తమ ఆధీనంలో ఉందన్నారు 329 ఇ సర్వే నెంబరులో 2 ఎకరాలు ఆదెర్ల వెంకయ్య తండ్రి లచ్చయ్య పేరుతో రితకార్డులలో నమోదవగా, 329 ఈ సర్వే నెంబర్ లో 2 ఎకరాలు 14 కుంటల పోరంబోకు భూమిగా నమోదైన వ్యవసాయ భూమి సైతం తమ ఆధీనంలోనే ఉందన్నారు కారేపల్లి గ్రామానికి చెందిన మేదరి వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి కౌలికి తమ భూమిని ఇచ్చామన్నారు. మేదరి వినోద్ కుమార్ పేరు మీద 329 ఇ సర్వేనెండర్ లో ఒక ఎకరం 20 కుంటలు పట్ట అయిందన్నారు ఈ క్రమంలో తమ వ్యవసాయ భూమిని దున్నేందుకు వెళ్లడంతో మేదరి ప్రతాప్ సదరు భూమిలోకి రానివ్వకుండా అడ్డుకున్నారన్నారు సమయంలో అడ్డుకున్నారన్నారు పోలీస్ స్టేషన్లో సైతం తాము ఫిర్యాదు చేశామని, సంబంధిత పత్రాలను తహశీల్దార్ కార్యాలయంలో చూపించి వివాదాన్ని పరిష్కరించుకోవాలని పేర్కొన్నటు వాపోయారు ఇప్పటికే దీనికి సంబంధించిన అన్ని పత్రాలను తహశీల్దార్ కు అందజేశామన్నారు. అధికారంతో తమపై అక్రమ కేసులు బనాయించి తమ భూమిలోకి రానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దీనిపై అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు ఈ విలేకరుల సమావేశంలో ఆదెర్ల పుష్ప, ఆదెర్ల అశోక్, ఆదెర్ల శ్రీజ, ఆదెర్ల పింకీ, ఆదెర్ల ఉమా, ఆదెర్ల వెంకటమ్మ, సిలివేరు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

**- వివరాలు వెల్లడించిన సీఐ ఇంద్రసేనారెడ్డి**

**చంద్రుగొండ, ఆగస్టు 29 – ప్రభాతవార్త:** గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో దొంగతనాలు చేసే వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. గురువారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో మీడియాకు ఆయన వివరాలు వెల్లడించారు. పెనగడప పంచాయతీలోని మద్దిగూడెంకు చెందిన మడివి భద్రయ్య చంద్రుగొండ సెంటర్ వద్ద బుధవారం సాయంత్రం అనుమానాస్పదంగా ఉండగా ఎస్సై స్వప్న, తన సిబ్బంది రైటర్ కోటి, కానిస్టేబుల్ అశోక్ పట్టుకోవడం జరిగింది. అతన్ని తమదైన శైలిలో ఇంటరాగేషన్ చేయగా ఈ ఏడాది చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామంలో, జూన్ నెలలో జరిగిన అభయ ఆంజనేయ స్వామి గుడిలో ఉన్న హుండి చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. ఇంకా అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంట్లం గ్రామంలో ఆలయంలో హుండీ చోరీ, సుజాతనగర్ పీఎస్ పరిధిలోని చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ఎస్సై స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు. రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టుకు తరలించారు.



## నేరాలు-దారుణాలు

### అనుమతులు లేకుండా అల్లోపతి మందులు విక్రయించడం నేరం

**కొత్తగూడెం, ఆగస్టు 29 – ప్రభాతవార్త:** ఎటువంటి అనుమతులు లేకుండా అల్లోపతి మందులు విక్రయించడం నేరమని ఖమ్మం జిల్లా ఔషధ నియంత్రణ సహాయ సంచాలకులు జి.రాజ్యలక్ష్మీ అన్నారు. కారుకొండ రామవరం గ్రామంలోని ఒక గ్రామీణ ఆర్ఎంపీ వైద్యుని వద్ద 54 రకాల మందులను జప్తు చేసి కోర్టులో ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా ఔషధ తనిఖీ అధికారి సంపత్‌కుమార్, ఖమ్మం జిల్లా ఔషధ తనిఖీ అధికారి దేవేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. అనుమతులు లేకుండా మందులు విక్రయించడం నేరమని, తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రగ్ అండ్ కాస్మోటిక్స్ చట్టం 1940 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేపడతామని అన్నారు.

### పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**కరకగూడెం,ప్రభాతవార్త** కరకగూడెం మండలంలోని నీలాద్రిపేట గ్రామానికి చెందిన దేవి (30) అనే వివాహిత మహిళ గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది.భార్య భర్తల గొడవల నేపధ్యంలో ఆమె పురుగుల మందు తాగినట్లు స్థానికులు తెలిపారు.మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ఏ రాజేందర్ తెలిపారు.

### వరకట్న వేధింపుల కేసులో జైలుశిక్ష

**కొత్తగూడెం లీగల్, ఆగస్టు 29 – ప్రభాతవార్త:** వరంగల్ జిల్లా వరంగలన పట్టణ పెరిక వాడకు చెందిన పబ్బినేని శ్రీనివాస్ రెడ్డికి కొత్తగూడెం కూలీలైన్‌కు చెందిన పుణ్యవతికి 2013 మే 29వ తేదీన వివాహం జరిగింది. వీరి వివాహ సమయంలో లక్షా 50 వేలు నగదు, రెండు బంగారు ఉంగరాలు, లక్ష రూపాయలు విలువ చేసే గృహోపకరణాలు కట్నంగా ఇచ్చి వివాహం చేయడం జరిగింది. ఆతర్వాత అత్త, భర్త అదనపు కట్నం తీసుకరమ్మని కొట్టి తిట్టడం జరిగింది. తర్వాత మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌కు 2015.12.11న భర్త పబ్బినేని శ్రీనివాస్‌రెడ్డిపై, అత్త పబ్బినేని విజయపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కేసులో రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టులో దర్యాప్తు అనంతరం రాజగోపాల్ చార్జిషీట్ దాఖలుచేశారు. ఐదుగురు సాక్షులను విచారించిన న్యాయస్థానం ముద్దాయి శ్రీనివాసరెడ్డిపై నేరం రుజువైనందున రెండవ అదనపు సివిల్ జడ్జి కే.సాయిశ్రీ ఆరు నెలల సాధారణ జైలుశిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.



## అనారోగ్యంతో గ్రామపంచాయతీ కార్మికుడు మృతి

**నివాళులర్పించిన మండల కమిటీ**

**కారేపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** సింగరేణి మండలం రేగుల గూడెం గ్రామపంచాయతీ కార్మికుడు ఏస్రెడ్డు శ్రీను అనారోగ్యంతో ఖమ్మంలో ఆసుపత్రిలో బుధవారం మృతి చెందారు సిఐటియు, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ సీనియర్ సింగరేణి మండల కమిటీ ప్రతినిధి బృందమృతుడి స్వగ్రామం మైనం రేగులగూడెంలో భౌతిక ఖాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. యూనియన్ మండల అధ్యక్షులు ఎస్‌కె హస్సెన్ అధ్యక్షతన సంస్మరణ కార్యక్రమం జరగగా ఒక నిమిషం మౌనం పాటించి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నేత నరేంద్ర మాట్లాడుతూ.... శ్రీను విధి నిర్వహణలో నీతి నిజాయితీగా పనిచేస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ విధులను నిర్వహించడంతో పాటుగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలనూ సంఘ కార్యక్రమంలోసమావేశాల్లోరెగ్యులర్‌గా పాల్గొనడం ఆయన యొక్క సంఘం పట్ల ఉన్న విదేయతకు నిదర్శనమని కొనియాడారు. మల్టీ పర్పస్ విధానం పేరుతో కార్మికులకు శ్రమను దోచుకోవడమే కాకుండా ప్రభుత్వాలు పీఎఫ్ ఈఎస్ఐ పర్మినెంట్ సౌకర్యాలు లేక రిటైర్మెంట్‌బెనిఫిట్స్ కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామ పంచాయితీ కార్మికులకు పాత బీఆర్ఎస్ ప్రభుత్వం, కొతనత కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం వలన సరైన టైంలో అనారోగ్యానికి వైద్యం అందక ఇబ్బందులు పడుతూ ట్రీట్మెంట్ లేట్ కావడంతో శ్రీను ఇబ్బందులు పడ్డాడని చనిపోయినప్పుడు దాన ఖర్చులకు 5000 ఇవ్వటం మినహా ప్రభుత్వం నుంచి డిపార్ట్మెంట్ నుంచి ఎలాంటి సహకారం అందదం లేదని కార్మికులు చనిపోతే వారి కుటుంబాలు భవిష్యత్తు ఏమిటో అర్థం కాని స్థితిలో ఉన్నదని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి స్కీం వర్కర్స్, కాంట్రాక్టు బేసిక్ లో పనిచేసున్న కార్మికులకు, మల్టిపర్పస్ వర్కర్లన్న పర్మినెంట్ చేయాలని కోరారు సంస్మరణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు బొల్లు కొమరయ్య, మూడు హిట్లర్ బానోతు మోతి సూర్యం, వజ్జా భాస్కర్, ఆదేర్ల గౌతం, అచ్చయ్య, రాధా, నంద, రాందాసు, కోటేష్, చల్ల నాగేష్, అర్జున్ రావు, భద్రం, నాగరాజు, ఆధార్ల శ్రీను, మురళి, కేలోతు సురేందర్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నలుగురికి జైలుశిక్ష

**కొత్తగూడెం లీగల్, ఆగస్టు 29 – ప్రభాతవార్త:** దొంగతనం కేసులో నలుగురికి జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం మూడవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వాంకుడోత్ శివనాయక్ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి శ్రీనివాసరావు 2018 జూలై 22వ తేదీన తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లి 25వ తేదీన ఇంటికి తిరిగి వచ్చారు. ఆ సమయంలో ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించి ఇంట్లోకి వెళ్లి పరిశీలించారు. బీరువా తాళం పగలగొట్టి అందులో ఉన్న 10.5 గ్రాముల బ్రేస్‌లెట్, చెవిదుద్దులు 5 గ్రాములు, మొత్తం విలువ రూ.42 వేలు గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి సీఐ రమేష్ కేసు నమోదు చేసుకునారు. అదే విధంగా కొత్తగూడెం టూటౌన్ సీఐ గోపి తన కేసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో పాల్వంచ మొండికట్టకు చెందిన పొన్నాల శివశంకర్, బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజరకు చెందిన జక్కుల వెంకన్న, పాల్వంచ ఇందిరాకాలనీకి చెందిన బానోత్ ప్రశాంత్, భద్రాచలం ఏఎస్ఆర్ కాలనీకి చెందిన వాడేపల్లి రమేష్‌లు అనుమానితులుగా తేలారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయని, పాల్వంచకు చెందిన ఫిర్యాదుదారు శ్రీనివాసరావుకు సంబంధించిన బంగారం నగలూ నలుగురి వద్ద రికవరీ చేయగా దర్యాప్తు అనంతరం పాల్వంచటౌన్ ఎస్సై రమేష్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో ఐదుగురు సాక్షుల విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో నలుగురికి పది నెలల జైలుశిక్షతో పాటు రూ.వెయ్యి చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

## అకాల మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మిత్రులు



**పాల్వంచ టౌన్, ఆగస్టు 29 – ప్రభాతవార్త:** ప్రాణ స్నేహితుడు అకాల మృతి చెందగా కుటుంబ సభ్యులకు తోటి మిత్రులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సంఘటన పాల్వంచ పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... పాల్వంచ పట్టణంలోని హైస్కూల్ రోడ్‌లో ఉన్న మద్యాన్నం వీరభద్రం ఈ నెల 19వ తేదీన అకాల మరణం చెందాడు. మృతుడితో పాల్వంచలోని నవత స్కూల్‌లో చదువుకున్న 1992-1993 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు వీరభద్రం కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. రూ.40 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. స్నేహం విలువను వారు చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో టీచర్ బండి జానకీరాములు, స్నేహితులు కర్నాటి రమేష్, శ్రీను, దోమల ప్రవీణ్, వీరయ్య, మోహన్‌రావు, ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

## ఆలయం ప్రార్థనకే కాదు.. కలిసి ఉండేందుకు దోహదపడుతుంది

**వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని టూరిజంగా తీర్చిదిద్దేందుకు కృషి – రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**

**జనగామ టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** గుడి అనేది ప్రార్ధనకే కాదని అందరం కలిసి మెలిసి ఉండడానికి దోహదపడుతుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం జనగామ మండలంలోని ఓబులకేశ్వాపూర్ గ్రామంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, జాయింట్ సెక్రటరీ భవాని శంకర్ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ బోనాలు, కోలాటాలు, కళాకారులు, డప్పుదరువుల నడుమ పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించగా ఆలయ అర్చకులు, వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామికి అభిషేకాలతో ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం స్వస్తిదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆలయంలో పూలమొక్కను నాటారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని మినీ సమావేశ మందిరంలో గ్రామ ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ తెలంగాణలోని గ్రామాన్ని పర్యటించడం ఇదే మొదటిసారి కావడం, ఈ గ్రామానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తమ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ గ్రామం వారు కాబట్టి ఆయన గ్రామానికి చేసిన సేవలు అభివృద్ధి తనకెంతో నచ్చిందన్నారు. ఇక్కడకు వచ్చే ముందు ఇది చాలా చిన్న ఆలయం అనిపించింది. కానీ మొత్తం చూశాక ఇది చాలా పెద్ద మందిరమని పేర్కొన్నారు. గుడి అనేది ప్రార్ధనకే కాదని అందరం కలిసి మెలిసి ఉండటానికి దోహదపడుతుందన్నారు. అలాగే దేవాలయం అనేది మన సంస్కృతి, జీవన విధానాన్ని మెరుగుపరుచుకునేందుకు ఉపయోగపడుతుందని వివరించారు.




## ధన్యజీవి రాధాకృష్ణమూర్తి మాస్టారు

-బూసిరెడ్డి శంకర్‌రెడ్డి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రుల వారి సేవలో తరలించి రాధాకృష్ణమూర్తి (93) మాస్టారు ధన్యజీవి అని భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షుడు డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి ఉద్ఘాటించారు. గురువారం శేషం రాధాకృష్ణమూర్తి మృతదేహానికి నివాళర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ... భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి శేషం రాధాకృష్ణమూర్తి మేలుకొలుపులు, సుప్రభాతం, దర్బార్‌సేవ, పవళింపు సేవా కార్యక్రమాలు తన 14వ సంవత్సరం నుంచి 70వ సంవత్సరం వరకు నిర్విరామంగా కొనసాగించారని, భక్త రామదాసు తీసుకొచ్చిన హరిదాసు వ్యవస్థలో వంశపారంపర్య వ్యవస్థలో ఆఖరివారని, అటువంటి శేషం రాధాకృష్ణమూర్తి మాస్టార్ మరణంకు చింతిస్తున్నామని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి సద్గతులు ప్రాప్తించాలని భగవంతుని వేడుకుంటున్నట్లు తెలియజేశారు.

## గోల్డ్‌మెడల్ సాధించిన భద్రాద్రి వాసికి పొదెం వీరయ్య సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జవాలిన్‌త్రో విభాగంలో బంగారు పథకం సాధించిన భద్రాచలం వాసి క్రీడాకారిణి అమ్రిస్‌ను వారి కుటుంబసభ్యుల సభ్యుల సమక్షంలో భద్రాచలంలోని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో పొదెం వీరయ్య ఘనంగా సత్కరించారు. అదేవిధంగా క్రీడాకారిణి కళాశాల ప్రిన్సిపల్ శేషుబాబు, కోచ్ గిరిప్రసాద్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏఎస్పీను సన్మానించిన రోటరీ ప్రముఖులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భద్రాచలం ఏఎస్పీగా నూతనంగా బాధ్యతగా స్వీకరించిన అంకిత్‌కుమార్ సంక్వార్‌ను రోటరీ క్లబ్ ప్రము ఖులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. మావోయిస్టు ప్రభావితమైన భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అంకిత్‌కుమార్ సంక్వార్ తన మార్క్ పాలన అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఏఎస్పీకు ఆల్‌దబెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల రోటరీ ఇంటర్నేషనల్ తాజా మాజీ గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి,రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్‌సైడ్ అధ్యక్షుడు డా.రమేష్‌బాబు, కోశాధికారి రాఘవయ్య, సభ్యులు ఆర్.కే.సత్యలింగం, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## భద్రాద్రిరామయ్య ఆవరణంలో గల వెంకటేశ్వరునికి మరణతోరణం బహూకరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆవరణంలో వేంచేసి ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామి వారికి భద్రాచలం పట్టణం తాతగుడికి చెందిన చారు గుళ్ళ పద్మవెంకటరమణ, దీప్తిశ్రీదేవి దంపతులు వెండి మకరతోరణాన్ని బహూకరించారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ తోరణాన్ని దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. అనంతరం అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పర్యవేక్షకుడు తోరణం 2 కేజీలు ఉందని, దీని విలువ రూ.1,80వేలుగా వివరించారు.

## రాధాకృష్ణమూర్తికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని అనేక సంవత్సరాలుగా ఆర్జీత సేవల్లో పాల్గొని, అనేకమంది విద్యాబుధ్ధులు నేర్పించిన శేషం రాధాకృష్ణమూర్తి మాస్టార్ మృతి తీరని లోటని స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. గురువారం రాధాకృష్ణమూర్తి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన సంతాప సానుభూతిని వ్యక్త పరిచారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు తాళ్ళరవికుమార్, ప్రధాన కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, భీమవరపు వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## క్రీడాకారుడికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



అంతర్జాతీయ క్రీడలకు ఎంపికైన గిరిజన క్రీడాకారుడైన టింగ ధర్మతేజకు గురువారం స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. టింగ ధర్మతేజ క్రీడల పట్ల ఆసక్తితో మన దేశం నుంచి నేపాల్ దేశం తైక్వాండ్ క్రీడలకు వెళ్ళడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా, నా దృష్టికి రాగానే రూ.50వేల ఆర్థిక సహాయం చేసి ప్రోత్సహించడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ క్రీడల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి,జిల్లాకు, భద్రాచలంకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంకు ప్రవేశానికి గాను ధరఖాస్తుల ఆహ్వానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల తెలంగాణ బాలికల కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆర్కా రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2024 - 2025 సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీలలోని ఖాళీ సీట్ల భర్తీ కోసం ఈ నెల 30 సోమవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ 10వ తరగతి 6.5 జీపీఏ ఉన్న వాళ్ళు మాత్రమే అర్హులని, వారు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో కళాశాలలో హాజరు కావాలని ప్రిన్సిపల్ సూచించారు.

## దత్తశేషసాయిబాబా వారి మందిరంలో పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో బాబా వారికి గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉదయం బాబా వారికి సుప్రభాత సేవ, అనంతరం నూతన వస్త్రాలంకరణ, కాగడ హారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు బాబా వారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వీటీవీ రమణారావు, కెల్లా శేఖర్, ప్రకాష్, అశోక్, బైరెడ్డి జయవెంకటరమణ, శ్రీరాములు, వేణు, తదితర భక్తులు పాల్గొన్నారు.

## వృద్ధురాలితో సహా ముగ్గురిపై పిచ్చికుక్కల దాడి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని వృద్ధురాలితో సహా ముగ్గురిపై గురువారం రాత్రి దాడి చేసింది. గాయపడిన వృద్ధురాలు తాటి రాజమ్మ, రాసన్న పేట, ములకలపల్లి మండలానికి చెందింది. కాగా ఆమె బూరుగు వాయి వెళ్ళేందుకు సెంటర్‌లో దిగి ఎక్కే క్రమంలోపిచ్చికుక్క దాడి చేసిందని స్థానికులు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న లోకిరెడ్డి సంతోష్ కుమార్‌రెడ్డి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



అత్యవసర పరిస్థితుల్లో వీపీఎస్ బ్లడ్ డొనేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్గనైజేషన్ సభ్యులు లోకిరెడ్డి సంతోష్ కుమార్‌రెడ్డి రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం భద్రాచలం ప్రభుత్వ హస్పిటల్ నందు కే.భద్రయ్య అనే వ్యక్తికి ఓ పాజిటివ్ బ్లడ్ ఆపరేషన్ నిమిత్తం అవసరం కాగా, విషయం తెలుసుకున్న పీ.వీ.ఎస్ బ్లడ్ డొనేషన్ ఆర్గనైజేషన్ సత్వరం స్పందించి ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ కలిగిన మారం లోకిరెడ్డి సంతోష్‌కుమార్‌రెడ్డి ద్వారా రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన వీపీఎస్ బ్లడ్ డొనేషన్ ఆర్గనైజర్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లోకిరెడ్డి మాట్లాడుతూ .. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉన్నవారు సంప్రదిస్తే రక్తదానం చేయడానికి తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని తెలిపారు.

## బషీర్‌బాగ్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



2000సంవత్సరంలో ఆగష్టు29న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో బషీర్బాగ్ వద్ద జరిగిన పోలీసు కాల్పుల్లో వీర మరణం పొందిన అమరవీరులు సత్తెనపల్లి రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ముందుకు తీసుకుపోవాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. సీపీయం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బండారు చందర్‌రావు కార్యాలయంలో బషీర్భార్ అమరవీరుల వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముందుగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను బషీర్బాగ్ ఉద్యమ స్ఫూర్తితో ఎదుర్కోవాలని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బీ.నర్సారెడ్డి, కారం పుల్లయ్య, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్‌ను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

### - బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 29 - (ప్రభాతవార్త): కొత్తగూడెం బార్ అసోసియేషన్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు మా బృందం విశేషంగా కృషి చేస్తుందని, ఈ క్రమంలో న్యాయవాదులందరి సహకారం అత్యవసరమని బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అన్నారు.



న్యాయవాదుల లైబ్రరీ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బార్ అసోసియేషన్‌ను పటిష్టంగా అభివృద్ధిచేయడానికి పలు ప్రణాళికలు రూపొందించామని అన్నారు. సాంకేతిక సదుపాయాలు న్యాయవాదుల పనిని వేగవంతం చేయడానికి ఇప్పటికే మూడు కంప్యూటర్ టైపిస్టులను నియమించామని, అధనంగా మరొక కంప్యూటర్ టైపిస్టును కూడా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. భవిష్యత్తులో డిజిటల్ లైబ్రరీ, ఇంటర్నెట్ సదుపాయాలు, ఆన్‌లైన్ కేసు మ్యానేజ్‌మెంట్ సిస్టమ్స్ లాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తరించాలని ప్రణాళిక ఉందని తెలిపారు. వాతావరణ మెరుగుదల అన్ని లైబ్రరీలు, అసోసియేషన్ హాల్‌లో ఏసీ సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయని వివరించారు. విద్యుత్, లైటింగ్, సౌండ్ సిస్టమ్స్ లాంటి ఇతర సౌకర్యాలను కూడా మెరుగుపర్చాలని సంకల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ఎంఎస్ఆర్ రవిచంద్ర, సాధిక్ పాషా, డి. రవికుమార్, ప్రతిభ, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రయాణీకులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 29 - (ప్రభాతవార్త): భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ మరమ్మతుల పేరుతో సంవత్సరాల కొద్ది



తాత్సారం చేస్తున్నారు. దీనివల్ల ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నీడ లేదు, కూర్చొనేందుకు జాగాలేదని, యాత్రికులు బయట చెట్ల కింద ఉంటున్నారని, బయట కూడా విపరీతమైన ఎండ, వర్షానికి పైకప్పు లేదని, త్వగా పనులు పూర్తి చేయించి ప్రయాణీకులకు అందుబాటులోకి తేవాలి. ఈ విషయాలపై నేతలు కొదమసింహం పాండురంగాచార్యులు ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాన్ని అందించారు.

## అత్యుత్తమ సాంకేతికతతో వినియోగదారులకు సేవలు

### - విద్యుత్‌శాఖ ఎస్ఈ మహేందర్

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 29 - (ప్రభాతవార్త): ఎల్లప్పుడు వినియోగదారునికి అత్యుత్తమ సేవలు అందించడానికి సాంకేతికతను అందిపుచ్చుకొని అందుకు అనుగుణంగా మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నామని జిల్లా సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ తెలిపారు. ప్రతీ ఒక్క పనిలో అధునాతన సాంకేతిక పద్ధతులు అవలంబిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా సిస్టం యావరేజ్ ఇంటరప్షన్ డ్యురేషన్ ఇండెక్స్, సిస్టం యావరేజ్ ఇంటరప్షన్ ఫ్రీక్వెన్సీ ఇండెక్స్ అని అంతరాయాలకు కొలమానంగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. సగటు వినియోగదారునికి కలిగే అంతరాయం, సగటున వినియోగదారునికి ఎన్నిసార్లు జరిగిన అంతరాయంపై రియల్ టైం డాటాను క్రోడీకరించి వాస్తవ గణాంకాల ఆధారంగా విశదీకరించి అంతరాయాలు జరగకుండా సత్వర చర్యలు తీసుకొని విద్యుత్ అంతరాయాలు కనిష్ట స్థాయికి తీసుకొచ్చామన్నారు. షెడ్యూల్ మెయింటెనెన్స్ అంతను కూడా యాప్‌లో పొందుపరుస్తామని, తద్వారా కాలానుగుణంగా పూర్తి అయ్యి తద్వారా అంతరాయాల సమయం తగ్గిందన్నారు. వినియోగదారుల పనులు ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి అవడానికి ఈ స్టోర్ విధానాన్ని ప్రవేశపెట్టామని, దీనిలో ఫేవర్ ప్రస్తావన ఉండదని, మొత్తం ఆన్‌లైన్‌లో జరుగుతుందని, అందువల్ల క్షేత్ర సిబ్బంది సమయం ఆదా అవుతుందని, త్వరితగతిన పనులు పూర్తి అవుతున్నాయని వివరించారు.

## రామచంద్ర కాలేజీలో ధ్యాన్‌చంద్ జయంతి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 29 - (ప్రభాతవార్త): శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ వనజ ఆధ్వర్యంలో హాకీ క్రీడకు వన్నె తెచ్చిన ధ్యాన్‌చంద్ జయంతిని



నిర్వహించారు. జాతీయ క్రీడా దినోత్సవం, గిడుగు వెంకట రాంమూర్తి జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగుభాషా దినోత్సవం జరిపించారు. ధ్యాన్‌చంద్ ఒలంపిక్స్ క్రీడల్లో మన దేశానికి మూడు బంగారు పతకాలు అందించారని, భారతదేశ కీర్తి ప్రతిష్టలను అంతర్జాతీయంగా చాటి చెప్పారని అన్నారు. పీడీ డాక్టర్ వెంకన్న వివిధ క్రీడాంశాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు రోజువారి జీవితంలో ఆటలను భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యా ప్రవీణ; వెంకట్, మధు, సునీత, సుష్మిత, అంజనీదేవి, శ్రీలత పాల్గొన్నారు.

## మాన్యువల్ స్కావెంజర్లపై నివేదిక

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు29 - (ప్రభాతవార్త): సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాల అనుసరించి జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్లను గుర్తించడానికి నియమించిన జిల్లా, సబ్ డివిజినల్ స్థాయిల్లో సర్వే కమిటీలు నివేదికలను అందించాయని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. సర్వే కమిటీలు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్లు లేరని గుర్తించామన్నారు. ఈ విషయంపై ఏవైనా అభ్యంతరాలుంటే కలెక్టరేట్‌లోని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ కార్యాలయంలో తెలియజేయాలని గత ఆగస్టు 13న చేసిన ప్రకటనపై ఎటువంటి అభ్యంతరాలు రాకపోవడంతో మాన్యువల్ స్కావెంజర్లు లేని జిల్లాగా ప్రకటిస్తామని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.





## టాస్క్‌ఫోర్స్ సీఐగా రమాకాంత్ బాధ్యతలు స్వీకరణ

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 29 - (ప్రభాతవార్త): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐగా ఏ.రమాకాంత్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ బెల్లం సత్యనారాయణ



ఖమ్మం ట్రాఫిక్‌కు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో రమాకాంత్‌ను నియమించారు. గురువారం రోజు టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి చేరుకొని ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామనానరు. గంజాయి, మట్కా, గుట్కా, పేకాట, పీడీఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని అన్నారు. ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే తన దృష్టికి తీసుకురావాలని, తీసుకొచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్సైలు జలకం ప్రవీణ్, రామారావు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఆర్గానిక్ స్టోర్ ప్రారంభం

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 29 - (ప్రభాతవార్త): మండల కేంద్రంలో బజాజ్ షోరూం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్గానిక్ స్టోర్‌ను ప్రముఖ వైద్యుడు వాసిరెడ్డి రమేష్‌బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండలానికి చెందిన కంభంపాటి నరేష్, నవీన్ అనే కవలలు కలిసి గత నాలుగు సంవత్సరాలుగా బీటెక్ పూర్తి చేసుకొని తమ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. ఎలాంటి మందులు వాడకుండా కేవలం ఆర్గానిక్‌గానే పంటలు పండిస్తున్నారు. వాటిని ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో మండల కేంద్రంలో షాపును ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, ప్రముఖులు పాల్గొన్నారు.



# జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలి

### - ఎంపీ రఘురాంరెడ్డిని కలిసిన మాలమహానాడు నాయకులు

చంద్రుగొండ, ఆగస్టు 29 - (ప్రభాతవార్త): చంద్రుగొండ ఎస్సీ జనాభా పెరిగిన దానికి అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని మాలమహానాడు చంద్రుగొండ మండలం అధ్యక్షుడు బడుగు శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డితో పాటు, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి అనుగుణంగా లేదని తీర్పును వెనక్కు తీసుకోవాలని, వర్గీకరణ వల్ల తలెత్తే సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. బీజేపీ ఎస్సీల్లో ఉన్న 59 కులాల మధ్య జగడం పెడుతుందని దళితుల ఐక్యత, అంబేద్కర్ భావజాలానికి వ్యతిరేకంగా ఈ వర్గీకరణ ఉందని, ఈ వర్గీకరణ రాజ్యాంగంలో భాగంగా ఉన్న ఆర్టికల్ 341 ఆధారంగా చేసుకొని కొనసాగలేదని చట్టసభలో చర్చ లేకుండా నేరుగా తీర్పు ఎలా ఇస్తుందని అన్నారు. వెంటనే వర్గీకరణను ఆపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడుగు వెంకటేశ్వర్లు, బేతి రాంబాబు, తలారి వెంకటి, తలారి రాంబాబు, బడుగు రవి, బడుగు చిన్ని వెంకటేశ్వర్లు, అంబేద్కర్ యూత్ సభ్యులు ఇల్లంగి బాలకృష్ణ, బేతి నాగబాబు, బడుగు గణేష్, నాగేశ్వరరావు, బేతి వంశీకృష్ణ, కొండ వంశీ, బడుగు విష్ణు, బడుగు వినోద్, రాయి రాజాలు పాల్గొన్నారు.



## పాత పాల్వంచ మైసమ్మతల్లి దేవాలయంలో గణపతినవరాత్రి ఉత్సవాలు

- మంటప ఏర్పాటుకు భూమిపూజ చేసిన కొత్వాల



**పాల్వంచ టౌన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:** పాత పాల్వంచ గడియకట్టలోని మైసమ్మతల్లి దేవాలయం ప్రాంగణంలో జరపనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలకు నిర్మించనున్న మంటప నిర్మాణ పనులకు డీసీఎంఎస్ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కర్రపూజ చేసి పనులను ప్రారంభించారు. మైసమ్మతల్లి దేవాలయం పూజారి సుమన్ శాస్త్రీ ఆధ్వర్యంలో మైసమ్మతల్లికి, గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్, కందుకూరి రాము, తేజ, సీతమ్మ, మాచవరపు లక్ష్మీ, మసనం అపర్ణ, గోసు కృష్ణవేణి, ఏ.రాజ్యలక్ష్మీలు పాల్గొన్నారు.

## వంగళ ఫౌండేషన్ సేవలు అనిర్వచనీయం

పాల్వంచ టౌన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని అభ్యుదయ బాలికల ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ గత విద్యా సంవత్సరం పదవ తరగతిలో అత్యధిక గ్రేడ్ మార్కులు సాధించిన 15 మంది విద్యార్థినులకు వారి తల్లిదండ్రులకు వంగళ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ షేక్ అబ్దుల్ జలీల్, హెచ్ఎం రమా, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్ చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున 1.50 లక్షలు చెక్కులను అందజేశారు. ఫౌండేషన్ అందిస్తున్న సేవలను కొనియాడారు. విద్యార్థులకు ఇలాంటి స్కాలర్‌సిప్స్ అందించడం పట్ల చదువులో వారు మరింత బాధ్యతను, మరింత పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఆలయంలో గానామృతలహరి

*పాల్వంచ టౌన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



పాల్వంచ టౌనంలోని గాంధీనగర్‌లో ఉన్న ఐదో వార్డులోని పెద్దపాల చెట్టు కింద వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాసంలో నెల రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గానామృత లహరిని నిర్వహించారు. అమ్మవారి భక్తిగీతాలు, అన్నమయ్య, రామదాసు, సాయిబాబా కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గంగపురి నాగేశ్వరరావు, పూజారి గద్దం భాస్కర్‌దాస్, కేసుపాక వెంకటేశ్వర్లు, శిరీష, నాగమణి, సత్యసాయి సేవా సమితి బృందం తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక సభ్యత్వ నమోదు చేయాలి

- జిల్లా బీజేపీ సభ్యత్వ నమోదు కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు



**పాల్వంచ టౌన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:** బీజేపీ పార్టీలో అత్యధిక సభ్యత్వనమోదు చేయాలని జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపాక రమేష్ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించి పట్టణ కమిటీ మీటింగ్ జరిగింది. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ బీజేపీ అని, బీజేపీ పాతఉర్ద రికార్డును మరలా బీజేపీ పార్టీనే బ్రేక్ చేస్తుందని అన్నారు. పాతఉర్ద సంస్థాగతంగా బలంగా ఉండాలంటే ప్రతీ బూత్‌లో బూత్ అధ్యక్షుడు తప్పనిసరిగా 200ల సభ్యత్వాలు నమోదు చేయాలని అన్నారు. వచ్చేనెల 2వ తేదీన దేశ ప్రధాని మొదటి సభ్యత్వం తీసుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్య క్రమంలో భూక్యా రవి, మాదారపు లక్ష్మణ్, బట్టు శివ, మాలోత్ ప్రశాంత్ నాయక్, నందిగాం వెంకటరమణ, కల్లోజు నాగరాజు, తాటికొండ కల్యాణ్, దున్న పోతులరాజు, ముత్యాలభాస్కర్, వంశీ, నిమనమల నాగలక్ష్మీలు పాల్గొన్నారు.

## సింగరేణి విద్యావ్యవస్థను అభివృద్ధి పర్చండి

- సీఎండీని కలిసిన కోటా శివశంకర్



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:** సింగరేణి విద్యావ్యవస్థలో విద్యార్థులను కాపాడాలని, సింగరేణి విద్యా వ్యవస్థను అభివృద్ధి పర్చడం, సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో ఎయిడెడ్ గ్రూపులను కాపాడాలని, ఎయిడెడ్ లెక్చరర్లను కాపాడాలని హైదరాబాద్‌లో సింగరేణి సీఎండీ బలరాం ను తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ కోరారు. ఉమెన్స్ కాలేజీలో ఎయిడెడ్ గ్రూపులు ఎత్తివేయడం వల్ల సీనియర్ లెక్చరర్లు వేరే కాలేజీలకు వెళ్లి పోవడంతో విద్యార్థులు కాలేజీలో చేరకుండా ఎంతో అనుభవం కలిగిన సరైన లెక్చరర్లు లేక విద్యార్థులు ఎవరు మహిళా కాలేజీలో చేరడం లేదని, దయచేసి సీనియర్ లెక్చరర్లను ఖచ్చితంగా కొనసాగింపు చేయాలని కోరారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఎన్నో కోట్ల రూపాయలను సింగరేని ద్వారా విద్యార్థులకు ఖర్చు పెడుతుందని, దానికి తగ్గట్టుగా సీనియర్ లెక్చరర్లను ఎయిడెడ్ గ్రూపుల్లో విద్యార్థులను సెక్షన్లను ఖచ్చితంగా ప్రతీ ఏడాది అందులో ఎయిడెడ్ సెక్షన్లలో విద్యార్థులు చేరేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రతీ సంవత్సరం ఎయిడెడ్ గ్రూపులు విద్యార్థులు లేక ఒక్కొక్క సెక్షన్ ఎత్తివేయడం చాలా అన్యాయం జరుగుతుందని అన్నారు.

## ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిని కలిసిన సురేష్‌నాయక్

*పాల్వంచ టౌన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



గాంధీభవన్‌లో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామిని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో కార్యకర్త స్థాయి నుంచి పనిచేసి ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్ష పదవి అందుకున్న నూతన అధ్యక్షుడు ఎడవల్లి వెంకటస్వామి ఎందరికో ఆదర్శం అన్నారు.




## ఓపెన్‌స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభం

*పాల్వంచ టౌన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మీషన్ డ్రైవ్‌లో భాగంగా గురువారం పాల్వంచలోని గౌతమి స్కూల్‌లో పాల్వంచ టౌన్ ఎస్సై సుమన్ చేతుల మీదుగా, డిప్యూటీ తహసీల్దార్ విజయచందర్, మున్సిపల్ మేనేజర్ సత్యనారాయణ, సిబ్బందితో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్, ఎం.వెంకట్, రమేష్, మురళి పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక పరమైన విషయాల్లో పారదర్శకంగా వ్యవహరించాలి

- ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి



**పాల్వంచ టౌన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:** మహిళా సంఘాలు ఆర్థిక పరమైన విషయాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రతీ పైసాకు లెక్కలు ఉండాలని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. శ్రీశక్తి భవనంలో అధ్యక్షురాలు కుమారి అధ్యక్షతన మండల మహిళా మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. తీసుకున్న రుణాలు కుటీర పరిశ్రమలకు, వ్యాపారాలకు ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం చెంది, తిరిగి సకాలంలో రుణాలు చెల్లించాలని అన్నారు. అనంతరం మహిళా సంఘం ఆడిట్ లెక్కలు సభ్యులకు తెలిపారు. ఎంపీవో నారాయణ, డీపీఎంలు సునందన్, యాదయ్య, ఏపీఎంలు రాంబాబు, వెంకయ్య, ఏపీవో రంగా, కార్యదర్శి లోక్కుకాంతమ్మ, కోశాధికారి చుక్కలు పాల్గొన్నారు.

## పాల్వంచ శ్రీచైతన్య పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**పాల్వంచ టౌన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:** పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య స్కూల్‌లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. లెజెండరీ హాకీ ప్లేయర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ పాల్గొని విద్యార్థులకు విద్యతో పాటు ఆటలకు కూడా ప్రాముఖ్యత ఇస్తామని అన్నారు. ఆటలు పిల్లల మానసికోల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ మధు, సీ ఇంచార్జి నాగబాబు, స్వర్ణలత, శిరీష, కోటేశ్వరరావు, పూర్ణిమ పాల్గొన్నారు.

అవును...

# వాళ్లిష్టపడ్డారు...పెద్దలు ఆశీర్వదించారు..ఒక్కటయ్యారు

**- సిరిపురంలో బదిరుల వివాహం**

**- ఆత్మీయంగా ఆశీర్వదించిన పెద్దలు**

మధిర,ఆగస్టు29(ప్రభాతవార్త



వారిరువురు బదిరులు... ఇరువురికి మూగబాసలే తప్ప నోటితో మాట్లాడుకునే పరిస్థితి లేదు.. అలాగే తమ భావాలను, భావనలను అందరికి పంచడంలో వీరికి వీరే అందెవేసిన చెయ్యి... చదువుకునే సమయంలో ఇరువురు ఒక దగ్గరే విద్యనభ్యసించారు... ఈక్రమంలో వీరిమద్య కుదిరిన స్నేహం బంధం మనసులను ఒక్కటిచేసేలా ప్రేమబంధానికి దగ్గరైంది... మూగబాసలే అయినా చదువులో ఉన్నతవిద్యను అభ్యసించారు...వీరి మద్య ఏర్పడిన ప్రేమబంధానికి రాష్ట్రహద్దులు వేరైనా సరిహద్దులు చెరిగిపోయేలా వీరి ప్రేమను మౌనభాషలో పెద్దలకు అర్థమయ్యేలా చెప్పారు... కొంత ఆంతరం ఆంతర్యపు వెసులుబాటు జరిగినా చివరకు ఇరు కుటుంబాలు ఇరువురిని ఒక్కటి చేసేందుకు ముందుకురావడంతో 'జీసస్' సన్నిదిలో గురువారం ఒక్కటయ్యారు....

**వివరాలలోకి వెళితే...:**మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన పల్లెపోగుగురవయ్య,నాగమణి దంపతుల కుమారుడు మధువంశీ పుట్టుకతో మూగ,చెవుడు కలిగి ఉన్నాడు. ఇతను చదువులో చూపుతున్న ఇష్టానికి తల్లితండ్రులు ఇతన్ని ఎమ్మెస్సీ వరకు చదివించారు. హైదరాబాద్‌లోని బ్రెయిలీ కశాశాలలో చదువుకుంటున్న సమయంలో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన ప్రభుదాసు శేషమ్మల కుమార్తె రజినితో స్నేహం ఏర్పడింది. ఈమె కూడా మూగ,చెవుడు బాదితురాలు.. ప్రస్తుతం మధువంశీ హైదరాబాద్‌లో ఓ ప్రయివేటు కంపెనీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. వీరిరువురి దగ్గరచేసిన స్నేహం,ప్రేమలకు పెద్దలు వీరిని దంపతులుగా చేసేందుకు అంగీకరించడంతో పెళ్ళిపీఠలను ఎక్కారు. వీరి వివాహం అత్యంత ఆదరాభిమానాలతో ఆత్మీయులు,బంధువుల మద్య చర్చిలో ఒక్కటయ్యారు. ఇరువురు ఒకే విధమైన లోపాలతో ఉన్నా వీరిమద్య నెలకొన్న అన్యోన్యత అన్ని రకాలుగా సక్రమంగా ఉన్నవారికంటే మెండుగా కనిపించడం వివాహానికి హాజరైన వారిని మనసారా దీవించేలా చేసింది.

# జిల్లాలో రాష్ట్ర గవర్నర్ విస్తృతస్థాయి పర్యటన

**- రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లా**

**- అనేక ఉద్యమాలకు కేంద్ర బిందువు..**

**- జిల్లాలో అనేక ప్రత్యేకతలు..**

**- సమీక్షలో ఎంపీ ఎమ్మెల్యేలు కావ్య, శ్రీహరి, పల్లారాజేశ్వర్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*







జనగామ జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తోపాటు అదనపు కలెక్టర్లు శాలువాలు కప్పి పూలమొక్కలతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. అనంతరం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, జాయింట్ సెక్రటరీ భవాని శంకర్, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ గీతాన్ని ఆలపించి జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై వివిధ శాఖలజిల్లా అధికారులు,జిల్లాకు చెందిన ప్రముఖ కవులు, కళాకారులు, జాతీయ రాష్ట్ర పురస్కార గ్రహీతలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**- జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై గవర్నర్‌కు వివరణ..:** అనంతరం జిల్లా అభివృద్ధి సంక్షేమంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ గవర్నర్‌కు వివరించారు. తెలంగాణ ఏర్పడ్డాక ఉమ్మడి వరంగల్ జిల్లానుంచి 2016లో జనగామ జిల్లా ఏర్పడిందని, జిల్లాలో 12మండలాలు ఉండగా 281గ్రామపంచాయతీలు ఉన్నాయని తెలిపారు. 2011సెన్సెస్ ప్రకారం జిల్లాలో మొత్తం 5,34,991మంది జనాభా కలిగి ఉందన్నారు. పాలకుర్తి సోమలింగేశ్వరస్వామి ఆలయం, చిల్పూరులోని బుగులు వేంకటేశ్వరస్వామి దేవాలయం, వల్మిడి రామాలయం, జాఫర్‌గడ్‌లోని నరసింహ స్వామి ఆలయం, బమ్మెర పోతన, ఇలా ఎన్నో చారిత్రక కట్టడాలకు జిల్లా నిలయ ంగా మారిందన్నారు. అలాగే పెంబర్తి హస్తకళలు జిల్లాకే తలమానికమని, పెంబర్తి గ్రామం 2023లో ఉత్తమ టూరిజం గ్రామంగా యునెస్కో గుర్తింపు పొందిందని తెలిపారు. అలాగే ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, ట్రైబల్ వెల్ఫేర్, సంక్షేమశాఖ, వ్యవసాయశాఖ, పౌరసరఫరాలశాఖ, ఫిషరీస్, ఉద్యానవనశాఖ, వెటర్నరీశాఖ, గ్రామీణాభివృద్ధిశాఖ పరిధిలోని మహిళాశక్తిపథకం, స్వయంసహాయక సంఘాలకు చెందిన పలు అంశాలపై కలెక్టర్ గవర్నర్‌కు వివరించారు.



**- రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాగా జనగామ..: ఎంపీ కడియం కావ్య**

జనగామ జిల్లా రాష్ట్రంలో అత్యంత నిరుపేద జిల్లా అని, కానీ ఇప్పుడు రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాగా పేరొందిందని ఎంపీ కడియం కావ్య తెలిపారు. అలాగే తనను ఈ ప్రాంతం నుంచి రెండవ మహిళా పార్లమెంటీరియన్‌గా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

**- అనేక ఉద్యమాలకు కేంద్ర బిందువు..: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

ఈ ప్రాంతం అనేక ఉద్యమాలకు కేంద్ర బిందువని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాంతంలో మొదలైన ఆందోళనలు, ఉద్యమాలు తరువాత కాలంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వ్యాప్తిచెంది రాష్ట్రాన్ని ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలు ప్రేమ, ఆప్యాయతలను పంచుతూ మంచి సహృదయులని తెలిపారు. జిల్లా చిన్నది అయినప్పటికీ యువశక్తి కలిగిన జిల్లా అని తెలిపారు.

**- జిల్లాలో అనేక ప్రత్యేకతలు..: స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ఇతర ప్రాంతాలతో పోలిస్తే జనగామ జిల్లా అనేక ప్రత్యేకతలు కలిగి ఉందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. నిజాం అతని అ న ా ం చ ా ల క ా ం వ్యతిరేకంగా అనేక విప్లవాత్మక ఉద్య మాల కు, ఆందోళ నలకు జన్మస్థలం జనగామ అని, అదే సమయంలో అనేక సాహి త్య, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు.




## చవితి ఆనందకరమైన వాతావరణంతోనే పండుగ జరుపుకోవాలి

**- ఎటువంటి వివాదాలకు అవకాశం ఇవ్వకండి**

**- ముదిగొండ సిఐ వడ్డేపల్లి మురళి**

*ముదిగొండ ఆగష్టు 29, ప్రభాతవార్త :*



వినాయక చవితి పండుగను అందరూ ఆనందకరమైన వాతావరణంతోనే జరుపుకోవాలని ముదిగొండ సిఐ వడ్డేపల్లి మురళి అన్నారు. మండల కేంద్రమైన ముదిగొండ స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం మంల పరిధిలోని ఆయా గ్రామాలలో వినాయక విగ్రహాలకు మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏర్పాటు చేసే నిర్వాహకులు తమ పూర్తి సమాచారాన్ని పోలీస్ స్టేషన్‌కి అందించి, స్టేషన్ నుంచి అనుమతి తీసుకోవాలని కోరారు. విద్యుత్ శాఖ నుంచి కూడా పర్మిషన్ తీసుకోవాలి, విద్యుత్ వైర్లు దగ్గర జాగ్రత్తగా ఉండాలని కోరారు. రోడ్డును బ్లాక్ చేసి విగ్రహాలను పెట్టవద్దని ఖాళీ స్థలాల్లో మాత్రమే విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. సౌండ్‌సిస్టం పెట్టినవారిపై చర్యలు ఉంటాయన్నారు. వినాయక చవితి పండుగ కులానికి, మాతానికి, రాజకీయానికి సంబంధించింది కాదని, వచ్చే రెండు మూడు నెలల్లో గ్రామ పంచాయతీ ఎన్నిక దృష్ట్యా దేవుని పండుగను రాచకీయం చేయవద్దన్నారు. మండపాల చుట్టుపక్కల కుటుంబాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కలిసిమెలిసి వినాయక చవితి నవరాత్రులను సంతోషంగా గడుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌శ్రేణుల ఆధ్వర్యంలో 'సూర్య' జన్మదినవేడుకలు

మధిర,ఆగస్టు29(ప్రభాతవార్త



మధిర శాసనసభ్యులు,డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క తనయుడు సూర్యవిక్రమాదిత్య జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మండలంలో ఘనంగా నిర్వహించారు. డిప్యూటీసిఎం క్యాంపుకార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వ్యక్తిగత సహాయకుడు అయిలూరిరంగారెడ్డి ఆధ్వర్యంలో,పార్టీకార్యాలయం కేశవ్‌భవన్‌లో మండల,పట్టణ అధ్యక్షులు సూరంశెట్టికిశోర్,మిర్యాలరమణల ఆధ్వర్యంలో కేక్‌లను కట్‌చేసి స్వీట్‌లను పంపిణీ చేసారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకిరవి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌కె ఫౌండేషన్‌లో అన్నదానాన్ని నిర్వహించారు, తొండలగోపవరంలో కేక్‌ను కట్‌చేసారు, ఈ కార్యక్రమాలలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు చావావేణుబాబు,నాయకులు మువ్వావెంకయ్యబాబు, కర్నాటిరామారావు,దుంపా ఉద్దండురెడ్డి, దారాబాలరాజు, మొండితోకసుదాకర్, నాగార్జున, తలుపుల వెంకటేశ్వర్లు, తూమాటినవీన్‌రెడ్డి,మునుగోటివెంకటేశ్వర్లు,నాయుడు,బాజీ,డేవిడ్,బండా రునర్సి ంహారావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సొమ్ముతో ప్రైవేట్ సోకులు..

- ప్రేక్షకపాత్రవహిస్తున్న అధికారులు
- అధికార పార్టీ నాయకులు ఇళ్లల్లో విందుతో అధికారులు
- ప్రభుత్వ కార్యక్రమం లేక పార్టీ కార్యక్రమమా అంటూ మండిపడుతున్న ప్రతిపక్షాలు



**చంద్రుగొండ, ఆగస్టు 29 – ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలో అధికార పార్టీ నాయకులు వర్గ విభేదాలతో పోటీపడి ఆఖరికి ప్రభుత్వ కార్యక్రమాన్ని సైతం పార్టీ కార్యక్రమంగా చేసి మొదటిసారిగా మండలానికి వచ్చిన ఎంపీ రఘురాంరెడ్డికి సమస్యలతో స్వాగతం పలికిన అధికార పార్టీపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం... అశ్వారావుపేట నియోజకవర్గంలోని సీఎం సహాయ నిధి నుంచి మొత్తం కోటి 34 లక్షల రూపాయలకు పైగా నిధులు విడుదల చేసినట్లు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి తెలిపారు. అందులోనే భాగంగానే మండలంలో గతంలో ప్రభుత్వ కార్యాలయంలో లేకనో నేరుగా లబ్ధిదారులు ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. అలాంటిది మండలంలో గురువారం జరిగిన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆ పార్టీ ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రభుత్వ కార్యాలయంలో పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేస్తారు. కానీ అధికార పార్టీ నాయకులు తమ నాయకులు ఇళ్లల్లోనే స్టేజీలు ఏర్పాటు చేసి చెక్కులు పంపిణీ చేస్తున్న తీరుపై పలు రాజకీయ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ప్రభుత్వ సొమ్ముతో ప్రైవేట్ సోకులు మాదిరిగా ప్రస్తుత అధికార పార్టీ నాయకుల పనితీరు ఉంది అంటూ మండలంలో పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని నాలుగు గ్రామాల్లో చెక్కులు పంపిణీ చేసే క్రమంలో మొదటిగా మద్దుకూరు గ్రామంలో ఓ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇంట్లో చెక్కులు పంపిణీ చేయగా పలువురు లబ్ధిదారులు చెక్కులు తీసుకోవడానికి నిరాకరించారు. దామరచర్ల గ్రామంలో ఓ చోట కాంగ్రెస్ నాయకులు ఇంట్లో అదే విధంగా చెక్కులు అందజేశారు. అదే విధంగా అయ్యన్నపాలెం గ్రామంలో మరో సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఇంట్లో చెక్కులు అందజేశారు. ఇది చాలదు అంటూ చంద్రుగొండలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇంట్లో ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. అప్పటి వరకు ప్రేక్షక పాత్ర పోషిస్తున్న మండలంలో ముఖ్య అధికారులలో కొందరు అక్కడే ఏర్పాటు చేసిన విందులో కనిపించడంతో అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అసలు ఇది ప్రభుత్వ కార్యక్రమం లేక పార్టీ కార్యక్రమం అంటూ విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమం అనుకుంటే ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యక్రమాన్ని చేయాలి పార్టీ కార్యక్రమం అంటే అధికారులు ఎలా అధికార పార్టీ నాయకులు ఇళ్లల్లో విందులో పాల్గొంటారు. అది కూడా ఆఫీస్ టైంలో అంటే అది నిజంగా ప్రభుత్వ కార్యక్రమమే అటువంటప్పుడు చంద్రుగొండ మండ లంలో ప్రేక్షక పాత్ర పోషిస్తున్న ఇలాంటి అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇది ముమ్మాటికి ప్రభుత్వ కార్యక్రమాన్ని కావాలని కొందరు నాయకులు అత్యుత్సాహం చూపి తమ ఇండ్లలో ఏర్పాటు చేయడం వల్ల పార్టీకి నష్టం చేకూరిందని అంటూ ఆ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాతవార్తకు తెలపడం గమనార్హం.

**– ప్రభుత్వ కార్యక్రమమా... పార్టీ కార్యక్రమమా... : బోగి కృష్ణయ్య, మండల బీజేపీ అధ్యక్షుడు**



చంద్రుగొండలో జరిగిన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు అత్యుత్సాహం చూసి ప్రభుత్వ కార్యాలయంలో చేయకుండా అధికార పార్టీ నాయకులు ఇళ్లల్లో చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో లాగా ప్రభుత్వ కార్యాలయంలోనూ లేక లబ్ధిదారుల ఇండ్లకు నేరుగా వెళ్లి అందజేస్తే బాగుండేది. ప్రభుత్వం సొమ్ముతో అధికార పార్టీ నాయకుల ఇళ్లల్లో చెకునకలు పంపిణీ చేయడం చూస్తే సొమ్ము ఒకరికి సోకు అధికార పార్టీ నాయకులది లా ఉంది అంటూ విమర్శించారు.

**– ఆ నిధులన్నీ గత ప్రభుత్వం మంజూరు చేసిందే : దారా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు**

గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన సీఎం సహాయనిధి చెక్కులు ఎన్నికల కోడ్ వల్ల ఆగి ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలు పంపిణీ చేస్తున్నారు. తప్ప మరి ఏమీ లేదు అన్నారు. ఇక పోతే అవి కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రజా ప్రతినిధుల సమక్షంలో లబ్ధిదారులకు అందజేస్తే బాగుం డేది లేదా ఎమ్మెల్యే, ఎంపీ క్యాంపు ఆఫీస్‌లో అంద జేసిన సరిపోయేది. అలా కాకుండా మండలంలో అధి కార పార్టీ నాయకులు ఇళ్లలో చెక్కులు లబ్ధిదా రులకు అందజేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నా మన్నా రు. అసలు మండలంలో అధికారులు ఉన్నట్లా లేనట్లా ఉం టే అధికారులను సైతం మండలంలో కొందరు నాయ కులు బెదిరిస్తూ పనులు చేస్తున్నా రన్నారు. ప్రజల ఒద రూ గమనిస్తున్నారు కాంగ్రెస్ పాలనకు కొన్ని నెల ల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకం వచ్చిందన్నారు. త్వర లోనే తగిన గుణపాఠం చెప్పి తీరుతామంటూ అన్నారు.

**– ఎమ్మెల్యే వివరణ...**

మండలంలోని సీఎం సహాయనిధి నుంచి చెక్కుల పంపిణీ ప్రభుత్వ కార్యక్రమం లేక పార్టీ కార్యక్రమం అనేందుకు వివరణ కోరేందుకు పలుమార్లు ఎమ్మెల్యేను ఫోన్‌లో సంప్రదించగా స్పందించలేదు.



# మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29 :** మట్టి గణపతులను పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆయన గురువారం కొత్తగూడెంలోని కలెక్టర్ కార్యాలయంలో మణుగూరుకు చెందిన శ్రీమొల్ల స్వచ్ఛంద సేవాసంస్థ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రకృతిని ప్రతిఒక్కరు కాపాడుకోవాలని, భవిష్యత్ తరాలకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొల్ల స్వచ్ఛందసేవాసంస్థ సభ్యులు చెరుకుపల్లి ఉపేందర్‌రావు, భూక్యా సైదులు, ఇండ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిబాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం

**-రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని మంగువాయిబాడువా గ్రామంలో పొడియం సురేష్ అనే వ్యక్తికి చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో దగ్ధమై ఆ కుటుంబం సర్వం కోల్పోయింది. సమాచారం తెలుసుకున్న భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు గురువారం మంగువాయిబాడువా గ్రామంలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆఫ్ భద్రాచలం సౌజన్యంతో ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు, వంటపాత్రలు, కొంత ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందించారు. బాధితులకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిప్పనసిద్దులు, యోగినారాయణ, వెంకట్‌రెడ్డి, దుమ్ముగూడెం ఎస్సై వెంకటప్పయ్య, దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, దర్సి వెంకటసాంబశివరావు, కుంజా శ్రీనివాసరావు, పిలకా వెంకటరమణారెడ్డి, సోడి చంటి, పూజారి సూర్యచంద్రరావు, వెంకయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

**-సీపీయం నాయకుల పరామర్శ**

అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన పొడియం సురేష్ కుటుంబాన్ని సీపీయం పార్టీ నాయకులు కారం పుల్లయ్య, యలమంచి వంశీకృష్ణ పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రెడ్‌క్రాస్ సొసైటీ వారు బాధిత కుటుంబానికి అందించిన వంట సామాగ్రిని సీపీయం నాయకుల చేతుల మీదుగా అందించారు.



# బీటీపీఎస్ రైల్వేలైన్ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం

**- మణుగూరు మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29 :** భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్) రైల్వేలైన్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తానని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలో పర్యటించారు. తొలుత రామానుజవరం గ్రామాన్ని సందర్శించి బీటీపీఎస్ రైల్వేలైన్‌లో భూములు కోల్పోయి నష్టపరిహారం కోసం ధరఖాస్తు చేసుకున్న వారితో మాట్లాడారు. భూములు కోల్పోయిన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. అనంతరం మండలంలోని పగిడేరు గ్రామాన్ని సందర్శించి జియో థర్మల్ ప్లాంటును పరిశీలించారు. అక్కడ వృధాగా పోతున్న నీటి కోసం ట్యాంకును నిర్మించి, పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలించాలని సింగరేణి అధికారులకు సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, బీటీపీఎస్ సీఈ బిచ్చయ్య, జెన్కో ఇంజనీర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదలకు గృహ వసతి రక్షణ కల్పించాలి

**-ఎమ్మెల్యే పాయంకు విన్నవించిన గోదావరి ముంపు బాధితులు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీ అటవీ ప్రాంతంలో సీతారామ కాలువ సమీపంలో గోదావరి వరద ముంపు బాధితులు నిర్మించుకున్న గృహవసతికి రక్షణ కల్పించాలని కోరుతూ గురువారం మణుగూరులోని పాయం వెంకటేశ్వర్లుకు తన క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి ముంపుబాధితుల ఇండ్లు లేని నిరుపేదల పోరాట కమిటి కార్యదర్శి సున్నం భూలక్ష్మి మాట్లాడుతూ.. ముంపు బాధితులు సుమారు 360 మంది పోరాట కమిటీ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా ఆందోళనలు చేస్తున్నామని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని, తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారని, ఆ నమ్మకంతో కృష్ణసాగర్ పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో



సీతారామాసాగర్ కాలువ సమీపంలో నిరువయోగంగా ఉన్న భూమిలో తాత్కాలిక గుడిసెలు వేసుకున్నామని, సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, తలాకొంత వేసుకుని రూ.13లక్షల వ్యయంతో గుట్టలుగా ఉన్న ప్రాంతాన్ని చదును చేసుకున్నామని, దీనివల్ల ఎవరికి ఇబ్బంది లేకున్నా పోలీసు శాఖ సహకారంతో తమ గుడిసెలను ఖాళీ చేసేందుకు నీటిపారుదల శాఖ, ఫారెస్టు అధికారులు సమాయత్తం అవుతున్నారని, మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని విన్నవించారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో కోడిమి రాధా, రాపర్తి లక్ష్మి, మరల కృపారాణి, సోడె అచ్చమ్మ, బిల్లా చంద్రకళ, వెంకటమ్మ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా జరపాలి

**మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29 :** వినాయక నిమజ్జనాలను ప్రశాంతంగా జరుపాలని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక ఉత్సవాలు నిమజ్జనాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అందరూ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, మణుగూరు ఎస్సై మేడా ప్రసాద్, మణుగూరు, అశ్వాపురం మండలాల గణేష్ ఉత్సవాల నిర్వాహకులు, మతపెద్దలు, పలు రాజకీయపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ విద్యార్థులకు డ్రైవింగ్‌పై అవగాహన

**- నగర ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసరావు**



**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** నగరంలో హార్వెస్ట్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఖమ్మం నగర ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ మోహన్‌బాబు, ఆర్ఐ సాంబ శివరావు, ఎస్ఐలు వెంకన్న, సాగర్, హోంగార్డ్ నాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ నానాటికీ నగరంలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిపోతున్నదని, దేశంలో చాలా వరకు ప్రమాదాలు మద్యం మత్తులో వాహనాలు నడపటం వల్ల, మైనర్లు వాహనాలు నడపటం వల్లే జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారన్నారు. కావున మైనర్లుగా మీరు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. వాహనాన్ని నడుపుతూ పట్టుబడితే ఎంతో భవిష్యత్తు ఉన్న మీ పేరు పోలీసు రికార్డులలో నమోదు అవుతుంది. తద్వారా భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు, ఉజ్వల భవిష్యత్తును కోల్పోవలసి ఉంటుంది. ఎంతో కష్టపడి చదివిస్తున్న మీ తల్లిదండ్రులకు మీరు తీరని అన్యాయంచేసిన వారవుతారు. మానసికంగా ఎంతో వ్యధను అనుభవించవలసి ఉంటుంది. మైనారిటీ తీరిన వెంటనే లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే విధి విధానాలకు లోబడి డ్రైవింగ్ చేయవలసిందిగా తెలియజేశారు. మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే ఏకంగా 25వేల రూపాయల జరిమానాతో మూడు సంవత్సరాల జైలు శిక్ష, 25ఏళ్ల వయస్సు వచ్చే వరకు లైసెన్స్ పొందకుండా ఆంక్షలు విధించడం జరుగుతుందన్నారు. విద్యార్థులుగా ఎంతో భవిష్యత్తు ఉన్న మీరు మైనారిటీ తీరకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అని తెలియజేశారు. బాధ్యతాయుత పౌరులుగా మెలగవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి పాల్గొన్నారు. ఎంతో విలువైన సమాచారాన్ని విద్యార్థినీ, విద్యార్థులకు అందజేసిన పోలీస్ కమీషనరేట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. బాధ్యతాయుత పౌరులుగా మెలగవలసిందిగా విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేశారు.

# ప్రముఖ జర్నలిస్టు బాబురావుకి అరుదైన గౌరవం



**కార్పొరేషన్, ప్రభాతవార్త** ప్రముఖ జర్నలిస్టు పియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా కౌన్సిల్ సభ్యుడు ప్రముఖ దినపత్రిక రిపోర్టర్‌కి అరుదైన గౌరవం లభించింది. విశ్వ నోబుల్ శాంతి బహుమతి గ్రహీత అనర్హుల పాలిటి కల్పల్లి శ్రీ మదర్ తెరిసా జాతీయ అవార్డును చేయుట సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ దేస్ ప్లయింగ్ ఇంటర్నేషనల్ యుఎస్ఏ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ప్రధానం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జరిగిన అవార్డుల ప్రధాన అంశం కార్యక్రమంలో స్థానిక పబ్లిక్ జరిగిన సన్మాన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా జర్నలిస్ట్ బాబురావు గారి అవార్డు ప్రధానం చేస్తూ ఘనంగా సన్మానించి సత్కరించి సేవలు కొనియాడారు. పత్రిక రంగంలో అనేక సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వహిస్తూ అంకితభావంతో పనిచేసే కాకుండా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించడమే కాకుండా సమాజంలో తనకున్న శక్తి మేర నిరుపేద విద్యార్థులకు అంగవైకల్యం కలిగినటువంటి విద్యార్థులకు వృద్ధులకు వివిధ రూపాలలో చేసిన సేవా కార్యక్రమాలగాను ఈ అవార్డు లభించడం ఆనందంగా ఉంది. మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నగర ఉపాధ్యక్షుడు తలారి రాధాకృష్ణ పాల్గొన్నారు.

# తెలుగుభాషా ప్రావీణ్యాన్ని మర్చిపోరాదు

**గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుర్మెటి శ్రీనివాసశర్మ**

**గురుకుల డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగుబాష, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు**



**ఖమ్మం రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఉన్నత చదువుల నిమిత్తం ఎన్ని బాషలు నేర్చుకున్నప్పటికి మాతృబాష, తెలుగు ప్రావీణ్యాన్ని మరిచిపోవద్దని తెలంగాణ సాంఘిక, సాంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుర్మెటి శ్రీనివాసశర్మ అన్నారు. గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నందు తెలుగుబాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసశర్మ, విద్యార్థినులు, అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన గావించారు. విద్యార్థినులు గిడుగు రామ్మూర్తి పంతులు, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ తెలుగు బాష ప్రాముఖ్యతని, గిడుగు రామ్మూర్తి వ్యవహారిక బాషకు పట్టం కట్టించిన విధానాన్ని వివరించారు. ఆటల ద్వారా ధ్యాన్ చంద్ దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చాడని క్రీడల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థినులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని బహుమతులను పొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ అతియాబేగం, కళాశాల తెలుగు అధ్యాపకులు కె.ఉషారాణి, పి.లీల, కళాశాల పిడి వై.చామంతి, అధ్యాపకుల బృందం, విద్యార్థినుల బృందం పాల్గొని విజయవంతం చేశారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్**



## త్రివేణిలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** భారత మేటి హాకి హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువులోనే కాక క్రీడల్లో కూడా తమ ప్రతిభను చాటి పాఠశాలకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా విషయాలతో పాటుగా క్రీడలు పట్ల కూడా అభిరుచి కలిగించే కార్యక్రమాలను మరిన్ని చేపట్టి వారిని సర్వతో అభివృద్ధిగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్‌ఓ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## న్యూ ఇండియా కంపెనీపై కేసు కొట్టివేత

**ఖమ్మం లీగల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** హైటెక్ డిజిటల్ కమ్యూనికేషన్ వారు న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీపై వేసిన కేసును కొట్టి వేస్తూ ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్మన్ వి.లలిత,సభ్యురాలు ఏ.మాధవిలత తీర్పునిచ్చారు. కేసు వివరాలు ఖమ్మం పట్టణానకు చెందిన హైటెక్ డిజిటల్ కమ్యూనికేషన్ పేరుతో కేబుల్ టివిని నడుపుతున్నాడు. కేబుల్ టివిలకు సంబంధించిన సెట్ ఆఫ్‌బాక్స్‌లను ఎల్ఎమ్‌వి గూడ్స్ కేరియర్‌లో హైద్రాబాద్ నుండి ఖమ్మం తీసుకొస్తున్న సందర్భంలో ఆ గూడ్స్ కేరియర్ చెట్టుకు ఢీ కొట్టడం వల్ల ఫైర్ యాక్సిడెంట్ కావటం వలన అట్టి వాహనంలో ఉన్న సెట్‌ఆఫ్‌బాక్స్‌లు కాలిపోవటం వలన తనకు నష్టం వచ్చిందని, ఆ నష్టాన్ని ఇన్సూరెన్స్‌వారు చెల్లించాలని ఫిర్యాదిదారుడు ఖమ్మంజిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌కు నివేదించారు. ఇట్టి కేసు పూర్వపరాలను పరిశీలించిన ఖమ్మంజిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ పై విధంగా తీర్పునిచ్చారు. న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ తరపున న్యాయవాదిగా బందారుపల్లి గంగాదర్ వాదించారు.

## కాసానిని పరామర్శించిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త:** సీపీఎం రాష్ట్ర నాయకుడు కాసాని ఐలయ్య తీవ్ర అనారోగ్యంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనను గురువారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాసాని ఐలయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఐలయ్యను పరామర్శించిన వారిలో భాగం హేమంతరావు, పోటు ప్రసాద్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




## అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భగని వద్ద కనకదుర్గమ్మవారి ఆలయంలో గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్ అమ్మవారిని దర్శించుకుని చండీయాగంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, కేపీయూజీ పీవో వీరభద్రరావు, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ఏరియా ఇంజనీరు శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ రామారావు, మైన్ మేనేజర్ వెంకటేశ్వర్లు, మణుగూరు ఓసీ మేనేజర్ రాజేశ్వరరావు, భాస్కర్, రామకృష్ణ, అవినాష్, కార్మికసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీ గ్రామంలో హెల్త్‌క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవాసమితి, వైద్యఆరోగ్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మండలంలోని వలస ఆదివాసీ గ్రామం పెద్దపల్లిలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపులో డాక్టర్ శేషగిరిరావు గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రత్నకుమారి, రామారావు, రాము, విజయ్, రోజా, గ్రామస్తులు భీమయ్య, కోఆర్డినేటర్ వెంకటమారేశ్వరరావు, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు రూ.2.45లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, కరకగూడెం మండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు వర్కర్ల వేతనాలు పెంచాలి

**- సింగరేణి ఎస్వోటూ డైరెక్టర్(పా)కు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29 :*

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు గురువారం కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో ఎస్వోటూ డైరెక్టర్(పా) ఎస్.వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. హైపవర్ కమిటీ వేతనాలను సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు యాజమాన్యం అమలుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

# బీజేపీ పాలనలో మహిళలకు భద్రత కరువు

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**- మహిళా రిజర్వేషన్‌బిల్లును అమలుచేయాలి**

**- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29 :*




బీజేపీ పాలనలో మహిళలకు భద్రత కరువైందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో జరిగిన మహిళా కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళలకు కేంద్రప్రభుత్వం భద్రత కల్పించాలని, హక్కులను నెరవేర్చాలని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలుచేయాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. కేంద్రప్రభుత్వం ఓబీసీ మహిళలను రిజర్వేషన్ బిల్లుల్లో చేర్చాలని, పెరుగుతున్న ధ్రవోల్బనాన్ని అరికట్టాలని అన్నారు. మహిళల హక్కులు, భద్రత, గౌరవం బీజేపీ పాలనలో ప్రశ్నార్థకంగా మారాయన్నారు. తొలుత మణుగూరు పట్టణంలో నారీ న్యాయ ఆందోళన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి బోడ దివ్య, ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, పినపాక నియోజకవర్గం బీబ్లాకు మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మణుగూరు మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, బూర్గంపాడు మండల అధ్యక్షురాలు గోనె రేణుక, చందా రత్తమ్మ, సమ్మక్క, కంది పద్మ, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు గృహవసతి రక్షణ కల్పించాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు మహిళల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29 :*




పినపాక నియోజకవర్గం బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ ప్రాంతంలోని సీతారామ కాల్వ సమీపంలో గోదావరి వరదముంపు బాధితులు నిర్మించుకున్న గృహవసతికి రక్షణ కల్పించాలని కోరుతూ గురువారం గోదావరి ముంపు బాధితులు, నిరుపేదలు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గృహపోరాటకమిటీ సభ్యులు కొడిమి రాధ, రాపర్తి లక్ష్మి, కృపారాణి, అచ్చమ్మ, చంద్రకళ, వెంకటమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలి

**- మణుగూరు ఏఈవో కొమరం లక్ష్మణ్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29 :*



రైతు రుణమాఫీ కోసం వ్యవసా యశాఖ అధికా రులను సంప్రదించాలని మణుగూరు ఏఈవో కొమరం లక్ష్మణ్‌రావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండ లంలోని రామాను జవరం, సాంబాయిగూడెం గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ రుణమాఫీ రైతు కుటుంబాలను సంప్రదించి నిర్ధారణ సెల్ఫీ గ్రూప్‌ఫోటోలు, వారి ఆధారాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ కాని రైతులు పూర్తి వివరాలతో వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఇన్‌చార్జి ఛటర్జీ, గ్రామస్తులు, రైతులు ఆవుల సర్వేశ్వరరావు, బాడిశ సతీష్, జూపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29 :*

నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కృష్ణ అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండల కేంద్రంలో నిర్వహించిన యూటీఎఫ్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉద్యోగుల పాలిట శాపంగా మారిన నూతన పెన్షన్ విధానాలను సామాజిక భద్రతలో భాగంగా రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని తీసుకురావాలన్నారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 4డీఏలను వెంటనే చెల్లించి నూతన పీఆర్‌సీని వెంటనే అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి స్వర్ణజ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి షేక్ మీరాహుస్సేన్, విజయలక్ష్మి, ఐలయ్య, కుమారస్వామి, కృష్ణమూర్తి, పద్మ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడాదినోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29 :*



మణుగూరు మండలంలో జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని రామానుజవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నందు హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పి.యశోద, పీడీ అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..**

మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో వెటరన్ ప్లేయర్స్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్.సత్యప్రకాష్, అధ్యాపకులు, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై ఎమ్మెల్యే పాయంకు వినతి

*అశ్వాపురం,ఆగస్టు29,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని మల్లెలమడుగు గ్రామానికిచెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలగాని జగన్నాథం(63)అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం మృతిచెందాడు.ఆయన మూడు నెలలుగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు.నాలుగురోజుల క్రితం హైదరాబాద్‌లోని ఓ ప్రేవేటు హాస్పిటల్‌లో చికిత్సపొంది మంగళవారం రాత్రి హైదరాబాద్ నుండి బయలుదేరి బుధవారం ఉదయం ఇంటికి చేరుకున్నాక మృతిచెందాడు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి ఓరుగంటి రమేష్ స్థానిక నాయకులు మొండికుంట మల్లెలమడుగు గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు మృతదేహాన్ని సందర్శించి మృతుని కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఆంక్షలు లేకుండా ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయాలి

*అశ్వాపురం,ఆగస్టు28,ప్రభాతవార్త.*

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లుగా రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ నాయకులు బుధవారం తహశీల్దార్ బి స్వర్ణకు వినతిపత్రం అందజేశారు.అందులో ప్రధానంగా రుణమాఫీ 50శాతం మంది రైతులకు కూడా వర్తించలేదని,లేనిపోని సాకులతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని,రెండు లక్షల రూపాయలు రైతుల ఖాతాలలో జమచేయాలని,సాగుచేసే ప్రతి రైతుకు కొత్త రుణాలు మంజూరు చేయాలని,ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరారు.వినతిపత్రం అందజేసినవారిలో నాయకులు పావురాల లాలయ్య నాగయ్య వున్నారు.

## ఉప్పరపల్లి పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహూకరణ

*చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త*



రోటరీ క్లబ్ ఆఫ్ అంకుర వరంగల్ వారిచే మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 14000 విలువ కలిగిన కెంట్ వాటర్ ఫిల్టర్‌ను అందించారు. ఈ మేరకు క్లబ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇద్దైతుల్లాఅలీ చేతుల మీదుగా అందించారు. జక్కుల సుభాష్ సెక్రటరీ, పుల్లూరు శ్రీధర్ ట్రెజరర్‌లను శాలువాతో సత్కరించారు. పాఠశాల పిల్లల చురుకుదనము చూసి అవసరమైన సామాగ్రిని పాఠశాలకు అందిస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మంచాల రమేష్ తిథి భోజనం సందర్భంగా పాఠశాలలో ఉన్న విద్యార్థులందరికీ భోజనము స్వీట్లు అతని అమ్మ పేరు మీద అందించడం జరిగింది. కాగా ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులు భూక్య హరి అలాగే పోదన్నతి పొందిన అనిత, అలాగే కొత్తగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా పాఠశాల హెడ్‌మాస్టర్ పరిపాటి సుధాకర్‌రెడ్డి, ముఖ్య అతిథులుగా మండల పీఆర్‌టియు ప్రెసిడెంట్ పూజారి సురేందర్, ప్రధాన కార్యదర్శి వెంకన్న, జడ్జిహెచ్‌ఎస్ ఉప్పరపల్లి పాఠశాల ఇంచార్జి హెడ్ మాస్టర్ శశిధర్, బాలాజీరావు, కోనాపురం హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేషన, వేధ ప్రకాష్, ఓం ప్రకాష్, సంధ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలను పాటించని నల్లబెల్లి కాకతీయ గ్రామీణ వికాస బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్

*నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త*



నల్లబెల్లి మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ తీరు నిరసిస్తూ బిజెపి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బ్యాంక్ ముందు కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల పత్రాలతో రైతులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బిజెపి జిల్లా కార్యదర్శి తడక అశోక్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రక్రియ విషయంలో రైతులకు ఎలాంటి షరతులు లేకుండా అనగా మహిళా సంఘం, ఇతర కార్పొరేషన్, వ్యక్తిగత రుణాలకు సంబంధం లేకుండా రుణమాఫీ ప్రక్రియ చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి, వరంగల్ జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీచేసినప్పటికీ... ఆదేశాలు సైతం పాటించకుండా రైతు రుణమాఫీ ప్రక్రియ విషయంలో నల్లబెల్లి కాకతీయ గ్రామీణ వికాస బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ వ్యక్తిగత రుణాలను కడితేనే రుణమాఫీ ప్రక్రియ చేపడతామని చెప్పడంతో చాలా మంది రైతులు వారి సమస్య ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో జిల్లా కలెక్టర్ విషయంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రైతుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న కాకతీయ గ్రామీణ వికాస బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన

*జనగామ టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త :*

ఇంజనీరింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మజ్దూరి యూనియన్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 3న సికింద్రాబాద్ డీఆర్‌ఎం కార్యాలయం ముందు చేపట్టే ట్రాక్ మెన్ యుద్ధబేరి మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం యాదాద్రి జిల్లా ఆలేరు బ్రాంచ్ సౌత్‌సెంట్రల్‌రైల్వే మజ్దూరి యూనియన్ కార్యదర్శి డి.యెలేందర్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ దగ్గర బాణాపురం వద్ద రైల్వేట్రాక్ పక్కన ఎన్‌సీఆర్‌ఎంయు జెండాలు, బ్యానర్ పట్టుకొని నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూరి యూనియన్ ఆలేరు బ్రాంచ్ ట్రెజరర్, జనగామ రైల్వేస్టేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిద్దార్థలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు



*చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త*

చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిదార్థ హైస్కూల్లో ప్రపంచ తెలుగు బాషా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిదార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి తెలుగు బాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. పాఠశాలను విద్యార్థులు తెలుగు బాషపై చార్టులను ప్రదర్శించారు. తెలుగు బాష గొప్పదనాన్ని వివరించారు. హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు అలుగోజు వీరాచారి, చేరాలు, వెంకటేశ్వర్లు, గీత సృజన, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణుడి ఊరేగింపు వేడుకలు

*చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త*



మండలంలోని జల్లి గ్రామంలో శ్రీకృష్ణుడి ఊరేగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి పర్మదిన వేడుకల్లో భాగంగా త్రైత సిద్ధాంత ప్రభోద సేవాసమితి ఇందు జ్ఞానవేదిక వరంగల్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని జల్లి గ్రామంలో వేదిక నిర్వహించి కొలువు తీర్చారు. అలాగే స్వామికి ప్రతీ రోజు జ్ఞాన రిత్యా నిత్య పూజలు భగవద్గీత శ్లోక పారాయణం చేసి 4వ రోజు గురువారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు పుర వీధులలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఊరేగింపులో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక- వరంగల్ కమిటీ అధ్యక్షుడు సభ్యులు ఓంప్రకాష్, ఆచారి మాజీ ఎంపిపి, జక్కా అశోక్, బాబుగౌడ్, కిరణ్‌చారి, హనుమయ్య, కోమటి వెంకటేశ్వర్లు, సతీష్, భాస్కర్, సుధాకర్, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, రాజు, బిక్షపతి, రఫీ, శ్రీను, రమేష్, రామ చంద్రు, పద్మ, త్రైతశ్రీఅక్షయ, శశిరేఖ, రోహిణి, పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వారికి భారీ జరిమానా

*చెన్నారావుపేట,ఆగస్టు 29, ప్రభాతవార్త*




బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా విధించినట్లు నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని అడ్డబాటతండాకు చెందిన భూక్య రాజు అనే వ్యక్తి గతంలో నాటుసారా తయారీ దారులకు బెల్లం సరఫరా చేస్తూ పట్టుపడ్డాడన్నారు. అతన్ని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందన్నారు. అయినా తన ప్రవర్తన మారకుండా మళ్లీ నాటుసారా తయారీదారులకు నల్లబెల్లాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రాల నుండి తీసుకొని వచ్చి సరఫరా చేస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి నేరానికి పాల్పడినందున చెన్నారావుపేట తహసీల్దార్ ఆదేశాల మేరకు నిందితునిగా 70000 రూపాయలు జరిమానా విధించడం జరిగిందని సిఐ తెలిపారు.

## ఝూన్సీరెడ్డికి ఘనస్వాగతం

*దేవరుప్పుల, ఆగస్టు 29 ప్రభాతవార్త :*

విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝూన్సీరెడ్డికి హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు పుష్పగుచ్ఛం అందచేసి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల నాయకులు తోటకూరి పాండు, ఇనుమల నాగరాజు, దావెర అనిల్‌కుమార్, రెడ్డిరాజుల రమేష్, యాకన్న, గనుపాక ప్రదీప్, సాత్విక్, అశోక్, వెంకన్న, పులిగిల్ల సోమనర్సయ్య, ఎల్లయ్య, నీలారపు చిన్నవెంకన్న, వట్టిపల్లి దశరథ పాల్గొన్నారు.

## దూర ప్రాంతాలకు చికెన్ సెంటర్లను తరలించాలి

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ రోడ్డుకు ఉన్న చికెన్ సెంటర్‌లను తొలగించాలని డిమాండ్ చేస్తూ అర్బన్ రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్‌కు గురువారం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు శోభన్ బాబు మాట్లాడుతూ. చికెన్ సెంటర్‌లకు కూరగాయాల మార్కెట్‌లో స్థలం కేటాయించినప్పటికీ ఇక్కడి నుండి ఖాళీ చేయక ఇక్కడే ఉంటూ వారికి ఆనుకొని ఉన్న ఇతర వ్యాపారస్థులకు తీవ్ర నష్టం చేస్తున్నారని, గృహ సముదాయాలకు వ్యాపార సముదాయాలు తీవ్ర నష్టం చేకూరుతుందని, వర్షాకాలం వచ్చిందంటే అంబేద్కర్ బొమ్మ నుండి కృష్ణకాలనీ వరకు సైడ్ లేక వర్షపు నీరంతా దుకాణాల ముందు చేరి చికెన్ సెంటర్ నుండి వచ్చే వ్యర్థాలతో వీపరీతమైన వాసన రావడం మూలాన ఆప్రాంతంలో ఎలాంటి ఇతర వ్యాపారాలు జరుగుతలేవని, పరిశుభ్రత పాటించకుండా చికెన్ సెంటర్ యాజమానులు మాంసహరాలను విక్రయిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్‌ను కోరారు. కమీషనర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో క్యాతరాజు సతీష్, గోపరాజు రాజు, రమేష్, లక్ష్మి, కుమార్‌తో పాటు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

*నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త*

పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్‌ప్రసాద్‌రావు అన్నారు. గురువారం టీఎస్‌యూటీఎఫ్ నల్లబెల్లి మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని రంగాపురం, నందిగామ, నల్లబెల్లి, రుద్రగూడెం, కేజీబీవీ పాటశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కేజీబీవీ సీఆర్‌టిలకు రెగ్యూలరైజేషన్ చేయాలని అలాగే బేసిక్‌పే ఇవ్వాలని డిమాండ్ చేశారు. చందాతో కూడుకున్న పెన్షన్ పథకాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం పాటిస్తూ జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపే కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మర్రి అన్నాదేవి, జిల్లా కోశాధికారి సయ్యద్ అబ్దుల్ రవూఫ్, మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రాజిరెడ్డి, కత్తి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

*పాలకుర్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త :*

రాబోయే గణేష్ ఉత్సవాల దృష్ట్యా వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు పోలీస్‌స్టేషన్ పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులతో ఎస్ఐ సాయిప్రసన్నకుమార్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉత్సవ కమిటీ, ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. మండపాలకు పోలీసు, ఇతర శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, కాలనీ వాసులకు ఇబ్బందులు కలగకుండా మైక్‌సెట్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజికమాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠినచర్యలు తీసుకుంటామని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలోస్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు విత్తన శుద్ది చేసి విత్తితే నాణ్యమైన దిగుబడులు

*దుగ్గొండి, ఆగస్టు 29, ప్రభాతవార్త*

రైతులు విత్తన శుద్ది చేసి విత్తితే నాణ్యమైన దిగుబడులు వస్తాయని ఉద్యానవన శాఖాధికారి అల్లగొండ జ్యోతి అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో గురువారం బొప్పాయి, ఫామాయిల్, కూరగాయ, పసుపు, కూరగాయాల తోటలను పరిశీలించారు. రైతులు ఎత్తుమళ్ల మీద విత్తితే దుంప కుల్లును అరికట్టవచ్చన్నారు. బొప్పాయి తోట సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. పంటలపై రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మల్చింగ్‌తో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. చీడపీడలు దరిచేరవన్నారు.

## అగ్రహారంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

పెనుబల్లి, ఆగస్టు 29, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సిహెచ్. కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్ఎఫ్ఎస్ హెచ్‌హెచ్ సర్వే చేసి ఆర్ఎఫ్ఎస్ టీమ్ దగ్గు, జలుబు, జ్వరం, ఒళ్ళు నొప్పులు తదితర సాధారణ వ్యాధులకు చికిత్స అందజేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ శ్రీనివాస్, పిహెచ్ఎన్. సుగుణదేవి, సూపర్‌వైజర్ బి. నాగేశ్వరరావు, బషీరుద్దీన్, పొట్టమ్మ, హెల్త్ అసిస్టెంట్ కరీముల్లా, రవి, గ్రామ పంచాయితీ సిబ్బంది,



సెక్రటరీ నరసింహారావు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

కల్లూరు, ఆగస్టు 29, (ప్రభాతవార్త)



కల్లూరులో గల పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్యాలు పాఠశాల సిబ్బంది విద్యార్థులకు తెలుగుభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ విద్యాలయంలో విద్యార్థినీ విద్యార్థులు అమ్మ అక్షరం ఆకారం క్రమంలో కూర్చొని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్, అధ్యాపక బృందం పాల్గొని తెలుగు భాషా దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

## వ్యవహారిక బాషా దినోత్సవం

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త :




స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పీజీ స్వయం ప్రతిపత్తి కళాశాల భద్రాచలం నందు తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని వ్యవహారిక బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు డా.జాన్‌మిల్టన్ ముఖ్య అతిధులుగా విచ్చేసి, వ్యవహారిక బాష గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా తెలుగు విభాగాధిపతి డా.కపిల భారతి, తెలుగు అధ్యాపకులు డా.నందూరి రాంబాబు, జాయ్‌కిరణ్, వీరన్న, చరిత్రఅధ్యాపకులుగా డా.కిరణ్‌కుమార్, రసాయనశాస్త్ర అధ్యాపకుడు సుధాకర్, అధ్యాపకులు, అధ్యాపకేతర విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేస్తున్న ఉపాధ్యాయుడికి ఘనసన్మానం

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న బాధావత్ దేవాసింగ్ ఈ నెల 31వ తేదీన పదవి విరమణ చేస్తున్న సందర్భంగా బూర్గంపహాడ్ గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో ముందస్తుగా గురువారం పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాధావత్ దేవసింగ్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలు, రమేష్, సీతారాం, హరిలాల్, రూప్లా, హెల్త్ కో.ఆర్డినేటర్ రమా, నాలుగో తరగతి ఉద్యోగులు సాధిక్, పార్వతి, ముత్తమ్మ, విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## పెళ్ళి కుమార్తెను ఆశీర్వదించిన నాయకులు

కల్లూరు, ఆగస్టు 29, (ప్రభాతవార్త



మండల పరిధిలోని తాళ్ళూరు వెంకటాపురం గ్రామంలో సోంబత్తిని రాయప్ప, మరియమ్మ దంపతుల కుమార్తె మౌనిక వివాహానికి గురువారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి శేషగిరిరావు, పెద్దకోరుకొండి గ్రామ మాజీ మహిళా సర్పంచ్ వేము రత్తమ్మ ఇస్సాకు తదితరులు హాజరై పెళ్ళి కుమార్తెను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు

## గ్రామీణ వైద్యులు ఆర్ఎంపీలు ప్రథమచికిత్సమాత్రమే చేయాలి.

కరకగూడెం,(ప్రభాతవార్త:



కరకగూడెం మండల వైద్యాధికారి డాక్టర్ కారం మధు గురువారం కరకగూడెంలోని గ్రామీణవైద్యులు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్సాలయ ాలను,మెడికల్ షాపులను,ల్యాబ్‌లను గురువారం ఆకస్మికంగా తనిఖీచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ూ..ఆర్ఎం పీలు.పిఎంపీలు,పరిధికిమించి వైద్యం చేయవద్దని ఆదేశించారు.ప్రస్తుతం సీజనల్ వ్యాదులు మలేరియా,టైఫాయిడ్ డెంగీ వ్యాదులు గ్రామాల్లో ప్రబలుతున్నందున ఆర్ఎంపీలు హైటెంపరేచర్‌తో వచ్చిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి ప ంపిచాలని సూచించారు.పరిధికిమించి ఎవరుకూడా వైద్యం చేయకూడదని పరిధిదాటి వైద్యం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది నర్సింహారావు,కృష్ణ పాల్గొన్నారు..

## గట్టు దయతమ్మ దేవాలయం ప్రారంభం

కల్లూరు, ఆగస్టు 29, (ప్రభాతవార్త



కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు, లింగాల మధ్య ఆర్అండ్‌బి రహదారి వెంబడి ఉన్న దేవాలయంలో గురువారం ఇరు గ్రామాల పెద్దలు, ప్రజలు, దాతల సహకారంతో నిర్మాణం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాము, ఇరు గ్రామాల పెద్దలు, ప్రముఖులు, ప్రజలు, అత్యధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి

కల్లూరు, ఆగస్టు 29, (ప్రభాతవార్త

కల్లూరు మండలంలో గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పర్యటించారు. పర్యటనలో భాగంగా కల్లూరు రైతు వేదిక వద్ద కల్లూరు మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన 141 మంది లబ్దిదారులకు రూ. 35,69,500 చెక్కులను, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌కి సంబంధించిన 52 మంది లబ్దిదారులకు రూ. 52,06,032ల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ నీరజా ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండలానికి చెందిన లబ్దిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా యూత్, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు జాబితా రూపకల్పన పై ప్రత్యేక దృష్టి పంచాయతీ ఓటర్ జాబితా పరిశీలన వార్డుల వారిగా మార్పులు చేర్పులు

కారేపల్లి, ఆగస్టు 29,, (ప్రభాతవార్త :

పంచాయతీ ఓటరు జాబితాను పకడ్బందీగా అమలువరుస్తున్నట్లు కారేపల్లి కార్యదర్శి తిలక్ కిషోర్ తెలిపారు గురువారం కారేపల్లి గ్రామపంచాయతీలో పంచాయతీకి సంబంధించిన ఓటర్ల జిబితాలో చేర్పులు మార్పులను పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది కలిసి ఓటర్ల జాబితా ఆధారంగా వార్డు విభజన చేపడుతున్నారు. ఒక కుటుంబంలోని ఓటర్లంతా ఒకే వార్డులో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒక వార్డులో నివాసం మరో వార్డులో ఓటు ఉంటే వాటిని గుర్తించి వారి వార్డులోనే ఓటు ఉండేలా చూస్తున్నారు చనిపోయిన ఓటర్లు, ఇతర పట్టణాలు, గ్రామాలకు వలస వెళ్ళిన ఓటర్లను ప్రత్యేకం గుర్తిస్తున్నారు వార్డుల వారీగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ఫోటోతో కూడిన ఓటరు జాబితాను సిద్ధం చేస్తున్నారు.




# వినాయక చవితికి సిద్ధంగా ఉన్న విగ్రహాలు

**మధిర రోడ్డులో ప్రజలను ఆకర్షిస్తున్న రకరకాల వినాయక విగ్రహాలు**

**అందరికి అందుబాటులో ఉండే ధరలతో విగ్రహాలు : ఆవుల రామానుజం**

*వైరా, ఆగస్ట్29,(ప్రభాతవార్త):*



వినాయక చవితికి సంబంధించి విగ్రహాలు రకరకాల రంగులతో రకరకాల ఆకారాలతో ప్రజలను ఆకర్షించే విధంగా ముస్తాబయ్యాయి. వైరాలో మధిర రోడ్డులో కమ్మవారి కళ్యాణ మండపం సమీపంలో ఆవుల రామానుజం అనే వ్యక్తి ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు ప్రజలను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. సుమారు రూ.20లక్షల పైన వ్యయంతో విగ్రహాల ఏర్పాటు చేశారు. రకరకాల రూపంలో రకరకాల ఆకారంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు ముంబై నుండి ప్రత్యేకంగా తీసుకొచ్చిన రకరకాల రంగులతో ఎంతో నైపుణ్యత కనబరిచే విధంగా విగ్రహాలను తీర్చిదిద్దారు. సుమారు 25మంది వర్కర్లు సంవత్సరం పాటు రామానుజం నేతృత్వంలో విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది. వినాయక చవితి దగ్గరకు వస్తున్న సందర్భంలో ఇప్పటికే పెద్ద ఎత్తున విగ్రహాల బుకింగ్ కూడా జరిగిపోయింది. మండలంలోని పలు ప్రాంతాల నుండి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారు. రకరకాల సైజుల్లో ఏర్పాటు చేసిన వినాయకుడు విగ్రహాలు ఎంతో చూడముచ్చటగా ఉన్నాయి. ఈ విగ్రహాల ఏరానపటు కోసం రకరకాల సామాజిక వర్గాల ప్రజలు కూడా ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ఏది ఏమైనప్పటికీ వైరా పట్టణంలో మధిర రోడ్డులో ఎంతో సుందరంగా వినాయక విగ్రహాలను తీర్చిదిద్దారు.

ప్రజలకు అందుబాటులో ధరలకే విగ్రహాలను విక్రయిస్తాం: ఆవుల రామానుజం

వినాయక చవితి నేపద్యంలో వైరాలో విగ్రహాలను ఏర్పాటం చేయడం జరిగిందని , ఈ విగ్రహాలను ప్రజలకు అనుకూల ధరలకు అందించడం జరుగుతుందని విగ్రహాల ఏర్పాటు నిర్వాహకులు ఆవుల రామానుజం తెలిపారు. ప్రజలకు నచ్చే విధంగా రకరకాల రూపాల్లో వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేశామని ప్రజలు వారికి నచ్చిన విగ్రహాలను తక్కువ ధరలకే మా వద్ద నుంచి తీసుకెళ్లవచ్చునని రామాంజనేయులు తెలుపుతున్నారు. విగ్రహాలు కావాల్సిన వారు 6304122553 నెంబర్‌ను సంప్రదించాలని రామాంజనేయులు తెలిపారు.

## జ్వరంతో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి మార్పు చేయూత

*వైరా, ఆగస్ట్29,(ప్రభాతవార్త):*



ఇటీవల జ్వరంతో బాధపడుతూ మృతి చెందిన ఐదేళ్ల చిన్నారి సిద్దిక్ కుటుంబానికి మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత అందించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌కు చెందిన కూలి పనులు చేసుకొని జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబం అక్బర్, నూర్జహాన్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రెండో కుమార్తె సిద్దిక్(5) జ్వరంతో బాధపడుతూ ఆగస్ట్24వ తేదీన మృతి చెందింది. ప్రస్తుత సమయంలో కూలి పనులకు బయటికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నామని,ఏదైనా సహాయం చేయాలని చిన్నారి తల్లిదండ్రులు కోరడంతో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గుడిమెట్ల రజిత వారి ఇంటికి వెళ్లి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, కుదురుపాక సుధాకర్, ఈలప్రోలు ప్రశాంత్, బత్తుల నాగార్జున, షేక్ మీరా, జాని, అజిత, కారుమంచి మురళి,చిన్నారి తల్లిదండ్రులు, నూర్జహాన్, అకబ్బర్, అక్క సన తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏసి ఫంక్షన్ హాల్‌లో వాస్తు పూజలు చేసిన డాక్టర్‌పెరుమాళ్ళ కృష్ణమూర్తి దంపతులు

**గోపూజలు చేసిన మహిళలు**

*వైరా, ఆగస్ట్29,(ప్రభాతవార్త):*



శ్రీవాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో భోజనశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏసి ఫంక్షన్ హాల్‌లో వాస్తు పూజలు నిర్వహించారు. శ్రీవాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, పద్మావతి దంపతులు పీటల మీద కూర్చొని వాస్తు పూజలు నిర్వహించారు. శ్రీవాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాసరావు మాట్లాడుతూ భోజనశాలను నూతనంగా విస్తరింపజేసి రూ.45లక్షలతో ఏసి ఫంక్షన్ హాల్‌ను నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలతో ఏసి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి భోజనశాలకు ఉపయోగంలోకి తీసుకొచ్చామని తెలిపారు. ఏసి ఫంక్షన్ హాల్‌ను ఏర్పాటుకు సహకరించిన దాతలు అందరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రోజు నుండి శ్రీవాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అన్ని రకాల ఫంక్షన్లకు అందుబాటులో ఉంటుందని కృష్ణమూర్తి తెలిపారు. ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాసరావు పర్యవేక్షణలో తక్కువ వ్యవధిలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా నూరి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా నూరి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం కోశాధికారి మిట్టపల్లి వెంకటరమణ, మధులత దంపతులు గజ్జల కృష్ణమూర్తి, మణి దంపతులు, నూకల ప్రసాదరావు, అన్నపూర్ణ దంపతులు, మిట్టపల్లి శ్రీనివాసరావు, మంజుల దంపతులు, మిట్టపల్లి నాగేశ్వరరావు, రంగా సింహాద్రి, రంగా రమేష్, మిట్టపల్లి నాగి, కొల్లా రాంబాబు, మిట్టపల్లి సత్యంబాబు, మిట్టపల్లి శివ నాగభూషణం, అనుమోలు భాస్కర్‌రావు, వనమా కిరణ్, అనుమోలు కృష్ణార్జున్‌రావు, రాయల ప్రసాదరావు, కొదుమూరి గోపాలకృష్ణ, చేదే కృష్ణ, వజినేపల్లి కోటేశ్వరరావు, మిట్టపల్లి పద్మజ, గజ్జట కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన మహిళా కాంగ్రెస్ శ్రేణులు

*రఘునాథపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త :*



ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలను రఘునాథపల్లి మండల మహిళా అధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ పేర్నె ఉషా రవి ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. మహిళా కాంగ్రెస్ నూతన మండల గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడంలో భాగంగా మండలంలోని 36గ్రామాలు ఉండగా అందులో 28గ్రామాలకు మండల మహిళ గ్రామశాఖ అధ్యక్షురాలను నియమిస్తూ ఎమ్మెల్యే, ఎంపీలకు నివేదిక అందించారు. పార్టీ ప్రభుత్వ గెలుపుకోసం కృషిచేసిన వారికి స్థానిక సంస్థలలో అవకాశాలు కల్పించాలని కోరారు.అలాగే మండలంలోని మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తూ వారిని ప్రోత్సహించాలని ఎంపీని కోరగా ప్రతీ మహిళకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తుమ్మ విజయమేరి, బుట్టెడ్డి శ్రీలతరెడ్డి, శ్రీలత, అరుణ, లింగమ్మ, రాగిరి స్వప్న, జూకంటి పద్మ, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీసైన్స్ ల్యాబ్ నిర్మాణం పరిశీలించిన నోడల్ అధికారి

*పాలకుర్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ పథకం ద్వారా మంజూరైన సైన్స్ ల్యాబ్ నిర్మాణ ప్రగతిని మండల నోడల్ ఆఫీసర్ పోతుగంటి నర్సయ్య స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రమేష్ తో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పీఎం శ్రీ ద్వారా మంజూరైన ఈ సైన్స్ ల్యాబ్ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు వరం లాంటిదని, ఈ సైన్స్ ల్యాబ్ విద్యార్థుల ఆలోచన నైపుణ్యాలను అభివృద్ధి పరచడానికి ప్రయోగశాల ద్వారా వాస్తవ విషయాలను తెలుసుకోవడానికి పరిశీలన శక్తినతని పెంపొందించడానికి ఉపయోగపడుతుందని, త్వరలో ఈ సైన్స్ ల్యాబ్ అందుబాటులోకి వస్తుందని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో నవగ్రహ సహిత సుదర్శన హోమం

*వైరా, ఆగస్ట్29,(ప్రభాతవార్త):*

వైరాలోని హనుమాన్ బజార్‌లో ఉన్న శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవాలయం నందు శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా లక్ష్మీగణపతి సహిత నవగ్రహ సహిత సుదర్శన హోమం జరుపుతున్నామని దేవాలయ అర్చకులు బొద్దుపల్లి వాసుదేవ శాస్త్రి తెలిపారు. సామూహిక శ్రావణలక్ష్మినమ కుంకుమార్చన సాయంత్రం 6గంటలకు నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీసాయి వాసవి మహిళా భజన బృందం వారిచే భజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున భక్త మహాశయులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి యొక్క దివ్య అనుగ్రహానికి పాత్రులు కాగలరని మనవి.

## 31లోగా డాక్ అదాలత్‌కు దరఖాస్తులు అందించాలి

*జనగామ టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త :*

సెప్టెంబరు 9వ తేదీన రాష్ట్రస్థాయి డాక్ అదాలత్ నిర్వహిస్తున్నందున పోస్టల్‌శాఖ ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను పరిష్కరించుకునేందుకు ఈనెల 31తేదీలోగా దరఖాస్తులను అందించాలని చీఫ్ పోస్టు మాస్టర్ జనరల్ ఎం.లక్ష్మీ మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదు దారులు తమ ఫిర్యాదులను ఒక పోస్టల్ కవర్‌లో ఎం.లక్ష్మీమాధవి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయం హైదరాబాద్ రీజియన్ హైదరాబాద్ 500001 చిరునామాకు ఈనెల 31వ తేదీలోపు పంపించాలని తెలిపారు. కవర్‌పై డాక్ అదాలత్ అని వ్రాయాలని సూచించారు. ఫిర్యాదు దారులు తమ ఫిర్యాదుతోపాటు కమ్యునికేషన్‌కోసం వారి మొబైల్ నంబర్, ఈ మెయిల్ ఐడీ, చిరునామాను తెలియచేయాల్సిఉందిగా కోరారు. సెప్టెంబరు 10వ తేదీన నిర్వహించే అదాలత్ గూగుల్ మీట్ లింకును మొబైల్ నంబర్, ఇమెయిల్ ఐడీ ద్వారా తెలియచేదం జరుగుతుందన్నారు.

# 100 పడకల హాస్పిటల్‌ను ప్రజలకు అంకితం చేయండి

## రోడ్డుపై ధర్నా చేసిన బీజేపీ నేతలు

సత్తుపల్లి, ఆగష్టు 28, ప్రభాతవార్త:



సత్తుపల్లి నియోజకవర్గ ప్రాంత ప్రజానికానికి ఆరోగ్యసేవలు అందించాలని 100 పడకల హాస్పిటల్ నిర్మాణాలు పూర్తి చేసుకొని వృథాగా పడి ఉందని, వెంటనే దీనిని ప్రారంభించి ప్రజలకు అంకితం చేయాలని బీజేపీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. సత్తుపల్లి పట్టణంలోని ప్రస్తుతం కొనసాగుతున్న ఏరియా హాస్పిటల్ వెనుక గత మూడేళ్ల క్రితం దాదాపు 34 కోట్ల అంచనావ్యయంతో నిర్మాణాలు పూర్తి చేసుకొని ఏడాది కాలం నుండి వృథాగా పడి ఉందని, ఇది ప్రారంభోత్సవం చేసి ప్రజలకు అంకితం చేసి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని బీజేపీ పట్టణ మరియు మండల అధ్యక్షులు ఆచంట నాగస్వామి, పాలకొల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సత్తుపల్లి పట్టణంలో నిర్మించిన 100 పడకల హాస్పిటల్‌ను ప్రారంభించి వాటికి కావాల్సిన నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని ఆ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు కోరారు. అదే విధంగా పట్టణంతో పాటు మండలంలోని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు విష జ్వరాలతో అల్లాడుతున్నారని, ప్రభుత్వం ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని, ప్రైవేటు హాస్పిటల్స్‌లో ఎక్కడ చూసినా జ్వర పీడితులు నానా అవస్థలు పడుతున్నారని ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు. కోట్లాది రూపాయల నిధులతో నిర్మించినటువంటి ఈ వందపడకల హాస్పిటల్‌లో సీజనల్ వ్యాధులు విపరీతంగా ఉన్న దృష్ట్యా స్థానిక ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్ జిల్లా మంత్రులైన మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు జోక్యం చేసుకొని హాస్పిటల్‌కు కావాల్సిన నిధులు విడుదల చేయించి త్వరగా హాస్పిటల్‌ను ప్రారంభించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని రామలింగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రధాన రహదారిపై రాస్తారోకో చేయడం వల్ల రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దీంతో సమాచారం తెలుసున్న పోలీసులు ప్రదేశానికి వచ్చి నాయకులతో మాట్లాడి రాస్తారోకో విరమించే విధంగా సర్ది చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పి. మధుసూధన్‌రావు, జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షులు చావా కిరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్టా ప్రసాద్, వేంసూరు మండల అధ్యక్షులు పర్స రాంబాబు , పార్టీ నాయకులు చక్కా మధుసూధన్‌రావు, ఆచంట సుబ్రహ్మణ్యం, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.




## విశ్వశాంతిలో ఘనంగా తెలుగుభాష దినోత్సవ వేడుకలు

సత్తుపల్లి, ఆగష్టు 28, ప్రభాతవార్త:



సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలో తెలుగుభాషా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగుభాష అభివృద్ధికి పాటుపడిన జిడుగు వెంకట రామ్మూర్తి జన్మదినం సందర్భంగా విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మ భాష నేర్వలేనప్పుడు ఇతర భాషలు ఎలా నేర్చుకుంటారని, ఏ భాషకైనా మూలం అమ్మ భాష అని ఆ తరువాతే తదుపరి భాషలు అని తెలుగుభాషతో పాటు ప్రస్తుత పరిస్థితుల్లో ఆంగ్ల భాష కూడా అవసరం అని నాగేశ్వరరావు అన్నారు. తెలుగుభాష అజంతా భాష అని, ఈస్ట్ ఆఫ్ దా ఇటాలియన్ అని, దేశ భాషలయందు తెలుగు లెస్స అని ప్రముఖులు ఎందుకు తెలిపారో మన భాష మాధుర్యాన్ని అనుభవించినప్పుడే తెలుస్తుందని తెలుగు పండితులు , కవి రామిశెట్టి మరణ మూర్తి అన్నారు. అనంతరం 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల తెలుగు పాఠ్యాంశాల మీద, వ్యాకరణాల పై క్విజ్ నిర్వహించారు. భవిత నాయకత్వం వహించిన నన్నయ్య టీమ్ ప్రథమ బహుమతి గెలుచుకోగా, యశ్వంత్ టీమ్ నాయకత్వం వహించిన బద్దెన టీమ్‌కు తృతీయస్థానం లభించింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శైలజ, మణి, కిష్టాఫర్, రాంబాబు, అనీల్ తదితర ఉపాధ్యాయులు మరియు ఆర్‌వి రమణమూర్తిలు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# ప్రజల కోసం మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు కావాలి

## చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే రాగమయి

తల్లాడ, ఆగష్టు 29, ప్రభాతవార్త



ప్రజల కోసం మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు కావాలని స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లబ్ధిదారులను కోరారు. స్థానిక రైతు వేదికలో 150 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, 50 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం డిప్యూటీ తహశీల్దార్ ఏ. వనజ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 8 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేసిందని, రెండు రోజుల నుండి నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్‌ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని, మంచి చేస్తున్న ప్రభుత్వానికి భవిష్యత్తులో ప్రజలకు మంచి జరగాలంటే ప్రజల సహకారం ఉండాలని అప్పుడే ప్రభుత్వం మంజూరు చేసే పథకాలు ప్రజలకు అందుతాయన్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలకు త్వరలో శ్రీకారం చుట్టనుందని, రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేదని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పథకాలు అమలవుతున్నాయని, నియోజకవర్గంలో తనకు సహకారం అందిస్తే తాను ముఖ్యమంత్రికి పూర్తి సహకారం అందించినట్లవుతుందని, భవిష్యత్తులో ప్రజల సహకారం సంపూర్ణంగా ఉండాలని కోరారు. సమావేశంలో ఎంపిడిఓ ఎం.చంద్రమౌళి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, గోవిందు శ్రీను, మారెళ్ళ మల్లిఖార్జున్, తాళ్ళ జోసెఫ్, గణేశుల రవి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలోనే ఇలా వ్యవహరిస్తే ఎలా..?

తల్లాడ, ఆగష్టు 29, ప్రభాతవార్త



మండలంలోని నాయకులు సమన్వయంతో ఉండాలి తప్ప ప్రజల ముందు పలుచన కావద్దని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ హితవు పలికారు. స్థానిక రైతు వేదికలో రూ. 37 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, రూ. 50 లక్షల 5 వేల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో తల్లాడకు చెందిన రాయల రాము మాట్లాడుతూ తల్లాడలో దగ్గుల రఘుపతిరెడ్డి ఒక్కరే నాయకులా.. మమ్మల్ని ఎందుకు పిలవడం లేదని మండల అధ్యక్షుడిని ప్రశ్నించగా మిట్టపల్లికి చెందిన మరో నాయకుడు ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు చెక్కులు ఇచ్చే సమయంలో తమను ఎందుకు ఆహ్వానించడం లేదని మరో నాయకుడు వ్యాఖ్యానించగా ఎమ్మెల్యే జోక్యం చేసుకుని రూ. 87 లక్షల విలువచేసే చెక్కులు లబ్ధిదారుల కోసం పంపిణీ చేస్తున్నామని, మీడియా సమక్షంలోనే కార్యక్రమం జరుగుతుండగా , ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సభ వివాదాలకు ఆస్కారం ఇస్తారా అని ప్రశ్నిస్తూ విలేకర్లు కూడా సమావేశంలో ఉన్నారని, ప్రజలు సమయపాలన పాటించాలని, కొద్దిదానికే ఇలా వ్యవహరిస్తే అబాసుపాలు అవుతారని వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా ఎమ్మెల్యే సమక్షంలో ఇలాంటి రాద్ధాంతం జరగటం ఇదే తొలిసారి.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి, ఆగష్టు 29, ప్రభాతవార్త

పెనుబల్లి మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన 98 మంది లబ్ధిదారులకు రూ. 27,13,000ల విలువగల చెక్కులను, కళ్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన ఒక లబ్ధిదారులకి రూ. 1,00,116ల చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం పెనుబల్లి రైతు వేదిక వద్ద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తహశీల్దార్ ప్రతాప్, ఎంపిడిఓ అన్నపూర్ణ, పెనుబల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఎరువులకు కొరత లేదు

## జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

సత్తుపల్లి, ఆగష్టు 28, ప్రభాతవార్త:

ప్రస్తుతం వ్యవసాయ సీజన్‌లో రైతాంగానికి ఇబ్బంది లేకుండా జిల్లా వ్యాప్తంగా ఎరువులకు కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయని, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య తెలిపారు. సత్తుపల్లి మండలంలోని తాళ్లమడ గ్రామంలో రైతు రుణమాఫీ కుటుంబ నిర్ధారణ సర్వే జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీని ప్రకటించడంతో కొంత మంది రైతులకు ఈ పథకం అమలు కాక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బుధవారం నుండి జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల వారిగా ఈ సర్వే నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగానే తాళ్లమడ గ్రామంలో రుణంతీసుకున్నటువంటి రైతుల ఇళ్లకెళ్లి సర్వే చేస్తున్న తీరును జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య పరిశీలించి బ్యాంకు నుండి రుణాలు తీసుకున్న రైతులు, రేషన్‌కార్డులు లేని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ బి. శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ అధికారి వై. శ్రీనివాసరావు, విస్తరణ అధికారులు నరేష్, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సంపూర్ణ రుణమాఫీ జరిగేంత వరకు పోరాటం

### -బిజేపి రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోదరావు వెల్లడి

నేలకొండపల్లి, ఆగష్టు 29 (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేసేంత వరకు బిజేపి పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని బిజేపి రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోదరావు వెల్లడించారు. గురువారం కొత్తకొత్తూరు గ్రామం నందు బిజేపి పార్టీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌ను ఆయన సందర్శించి జ్వరాలతో హాస్పిటల్‌కు వచ్చిన రోగులను ఆయన పరామర్శించారు. ఒక్క బెడ్ పైననే ఇద్దరు మహిళా జ్వరపీడితులకు సెలైన్ ఎక్కించాడాన్ని చూసి ఆయన విస్మపోయారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి గ్రామం లోని పిఎస్ఆర్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో తాండ్ర వినోదరావు మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి జరగక పోవడం బాధాకరమని ఆయన చెప్పారు. విషజ్వరాలు ప్రభలుతున్నా వాటిని అరికట్టేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. జ్వరపీడితులు అధిక సంఖ్యలో హస్పిటల్‌కు వస్తుండటంతో అందుకు తగిన విధంగా పూర్తి స్థాయిలో వైద్యులను హస్పిటల్‌లో నియమించాలని ఆయన చెప్పారు. రోగులకు హస్పిటల్ నందు తగిన సౌకర్యాలు కల్పించాలని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి పథకం క్రింద ఖమ్మం జిల్లాను కూడా చేర్చాలని, ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోడి దృష్టికి తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. దీని వలన రూ.1.52 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని, జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ఇక్కడి బౌద్ధస్తూపంను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు పరిపస్థితి ఏమిటి అని, మహిళలకు రూ.2,500లు ఇస్తామని చెప్పారు, కానీ నేటి వరకు అమలు జరగలేదని ఆయన ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, బిజేపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీపుద్దీన్, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మొహినుద్దీన్, మండల బిజేపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, గెల్లా చక్రపాణి, తోగాటి నాగాచారి, కందరబోయిన వెంకటరమణ, బాజా రామకృష్ణ, మన్నె రాధాకృష్ణ, ఇస్లావత్ నాగేశ్వరరావు, అల్లు భూలక్ష్మీ, తేజావత్ మల్లికార్జున్, కాసాని ఉదయ్, చల్లా మల్లేశం, నర్సింహరావు, సతీష్ , వీరునాయక్ పాల్గొన్నారు.








## ఉపాధ్యాయ వృతికే వన్నె తెచ్చిన రామచంద్ర రాజు సేవలు అభినందనీయం

### ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు

కామేపల్లి, ఆగష్టు 29 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం పింజరమడుగు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు తోకచిచ్చు రామచంద్ర రాజు వృత్తికే వన్నెతెచ్చి ఆదర్శంగా నిలవడం అభినందనీయమని ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. కామేపల్లి మండలం గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



లో రామచంద్ర రాజు పదవి విరమణను పురస్కరించుకొని నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.రామచంద్రరాజు సేవలను ప్రశంసించారు. సమాజంలో అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనది అన్నారు.చేసే సేవలను బట్టి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు.ఈ సందర్భంగా రామచంద్ర రాజు దంపతులకు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి సేవలను ప్రశంసించారు.పండుగ వాతావరణం లో నిర్వహించిన ఈ పదవీ విరమణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో గోవింద్రాల కాంప్లెక్స్ హెచ్ఎం బి.నాగేశ్వరరావు,కొమ్మినేపల్లి హైస్కూల్ హెచ్ఎం పి.జ్యోతి,పింజరమడుగు హెచ్ఎం శంకర్, తోటమళ్ళ పవన్ ఉపాధ్యాయ సంఘ నాయకులు నర్సింహారావు, మున్వర్, సీతారాం, కోటేశ్వరరావు,కుమారస్వామి,శశిశేఖర్, ఆర్కే పురం హెచ్ఎం రత్నకిరణ్, రమణ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని రామచంద్ర రాజు ను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.రామచంద్ర రాజును ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు ముందుకు సాగాలని కోరారు. ఇటు విద్యారంగంతో పాటు అటు క్రీడా రంగంలో కూడా రాణించి రామచంద్ర రాజు 8 సార్లు వరుసగా జాతీయస్థాయిలో అవార్డులు పొందటం ఉపాధ్యాయ వృత్తికే గర్వకారణం అన్నారు.

## ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరంను సద్వినియోగం చేసుకోండి

### -ఎన్‌జిఆర్ సేవా కమిటి కన్వీనర్ ఏటుకూరి రామారావు వెల్లడి

నేలకొండపల్లి, ఆగష్టు 29 (ప్రభాతవార్త): ఈ నెల 31వ తేదీన నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు హైదరాబాద్ కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ , ఖమ్మం జిల్లా ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు



నిర్వహించనున్న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరంను రోగులు సద్వినియోగ చేసుకోవాలని ఎన్‌జిఆర్ సేవా కమిటి కన్వీనర్ ఏటుకూరి రామారావు, భక్తరామదాసు సర్వీస్ సొసైటీఅధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు, కార్యదర్శి తెల్లగొర్ల చినలింగస్వామి వెల్లడించారు. గురువారం నేలకొండపల్లిలోని మండల సిపిఎం కార్యాలయం నందు వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరంను నూతక్కి గంగాధరరావు నెలనెల వైద్య శిభిరం, భక్తరామదాసు సర్వీస్ సొసైటి వారు నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వైద్య శిభిరం ఉంటుందన్నారు. ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరంను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభిస్తా_రని వారు చెప్పారు. క్యాన్సర్ రోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు కోటి హనుమంతరావు, వల్లంచెట్ల భాస్కరరావు, పలువురు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## కొంగర, కట్టుకాసారంలో రుణమాఫీ పై ఇంటింటి సర్వే

నేలకొండపల్లి, ఆగష్టు 29 (ప్రభాతవార్త): కొంగర, కట్టుకాసారం గ్రామాలలో గురువారం రుణమాఫీ అర్హుల నిర్ధారణ కోసం నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి దేశబోయిన



అరుణకుమారి ఆధ్వర్యంలో ఏఇవోలు ఇంటింటి సర్వే నిర్వహించారు. వివరాలు సేకరించి యాప్‌లో అప్లోడ్ చేస్తున్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా తొలుత రైతుల అకౌంట్లు, ఆధార్‌కార్డులను క్షణ్ణంగా వారు పరిశీలిస్తున్నారు. కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్నారు. గత రెండు రోజులుగా దాదాపు 270 మంది రుణమాఫీ కాని రైతుల వివరాలు వారు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఇవోలు శిరీష, అవినాష్, అరవిందు పాల్గొన్నారు.

## కంచనపల్లి బిక్షం కుటుంబానికి

### ఆర్థిక సాయం అందజేసిన మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి, ఆగష్టు 29 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన కంచనపల్లి బిక్షం ఇటీవల మరణించడంతో వారి కుటుంబానికి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి రామనాథం ద్వారా ఆర్థిక సాయం రూ.5000ను వారి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆదెర్ల లక్ష్మీనారాయణ, చిప్పలపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి రైతు వేదికను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వ్యవసాయాధికారి

### రుణమాఫీ కొరకు 897మంది రైతులు కుటుంబ సభ్యులను నిర్ధారణ చేయించుకోవాలి...

### ఖమ్మం ఏడిఏ కొంగర వెంకటేశ్వర్లు

కామేపల్లి, ఆగష్టు 29 (ప్రభాతవార్త): జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య,ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వర్లు కామేపల్లి రైతు వేదికను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా కామేపల్లి రెవిన్యూ పరిధిలోని రైతు రుణమాఫీ పథకంకు సంబంధించి కుటుంబ సభ్యుల నిర్ధారణ కొరకు రైతు భరోసా యాప్ ద్వారా ఏ విధంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం ఏ విధంగా జరుగుతున్నదనే అంశంపై యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు.మండలం లోని మొత్తం 897మంది రైతులు కుటుంబ సభ్యులను నిర్ధారణ చేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారాదేవి, కామేపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి బి.శ్రీకన్య, రామకృష్ణాపురం పంచాయితీ సెక్రటరీ హట్కార్ పార్వతి, రైతులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవ్వాలి



**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి**

**- పకడ్బందీగా ఓటరు జాబితాను రూపొందించాలి**

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు29 - ప్రభాతవార్త:**

జిల్లా యంత్రాంగం పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవ్వాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ - సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల కమీషనర్ మాట్లాడుతు 18 సంవత్స రాల వయసు నిండిన ప్రతి వయోజనుడికి ఓటుహక్కును కల్పిస్తు ఫోటోతో కూడిన ఓటరు జాబితాను పకడ్బందీగా రూపోం దించాలన్నారు. జాబితా నుంచి గ్రామ పంచాయతీ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రీయను వార్డు ల వారిగా చేపట్టాల న్నారు. గ్రామాల్లోని వార్డుల్లో ఎన్నికల నిర్వహ ణకు అవసరమైన పోలింగ్ కేంద్రాలను, సిబ్బం దిని గుర్తించి ఆయా వివ రాలను అందజ ేయాలన్నారు. రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికా రులుగా విధులను నిర్వహించే వారికి అవస రమైన శిక్షణకు వీలుగా జిల్లా నుంచి 10మంది రీసోర్స్ పర్సన్లను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి శిక్షణకు పంపించాలన్నారు. ఈ సమా వేశంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ కాశయ్య, జడ్పీ సీఈవో చంద్రశేఖరరావు, డీపీవో చంద్రమౌళి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ దారా ప్రసాద్, డీఎల్పీ సుధీర్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# విషజ్వరాలు సోకి ఒక్క ప్రాణం కూడా పోకూడదు



**- సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**- జ్వరాలతో వచ్చే ప్రతీ ఒక్కరికీ రక్త పరీక్షలు నిర్వహించాలి**

**- మంత్రి దామోదర రాజనర్సింహా**

**కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త:**

వైద్యాధికారులు సమన్వయంతో పనిచేయాలని, విష జ్వరాలు బారిన పడి ఒక్క ప్రాణం కూడా పోకూడదని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిష్టినా జెడ్ చాంగ్తూతో కలిసి డీఎంహెచ్‌లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం హైదరాబాద్ నుంచి సమీక్షించారు. విషజ్వరాల వ్యాప్తి చెందకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వైద్యాధికారులు వైద్య సిబ్బంది అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రైవేట్ ఆస్పత్రులకు డీఎంహెచ్‌వో, డిప్యూటీ డీఎంహెచ్‌వో నిరంతర తనిఖీలు నిర్వహించాలని, ఆస్పత్రుల వార్డులు, పరిసరాలు రిజిస్టర్లు పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకొని రోగులకు అందే వైద్యంపై విచారణ చేయాలని, సాధారణ జ్వరాలను డెంగ్యూ, మలేరియా అంటూ దోచుకునే ఆస్పత్రులపై ప్రత్యేక నిఘా పెట్టాలని, సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు నియంత్రణకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆస్పత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. తాగునీరు, ఆహారం తీసుకునే విషయంలో జాగ్రత్తలు వహించేలా ప్రజలకు అవగాహన కలినపంచాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుకృత, డాక్టర్ బాలాజీ నాయక్, మధువన్, డాక్టర్ కల్యాణ్, డాక్టర్ స్పందన, డిప్యూటీ డెమో ఫ్రైజ్ మొహియుద్దీన్‌లు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం తగదు



**- త్వరలో డయాలసిస్ యూనిట్‌ని అందుబాటులోకి తెస్తాం**

**- రూ.79.40 లక్షలతో ఆస్పత్రిని ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభిస్తాం**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**పాల్వంచ టౌన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:**

రూ.79.40 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు, అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం ప్రభుత్వ ఆస్పత్రిని ఆయన సందర్శించి వైద్యులు, వైద్య సిబ్బందితో సమీక్షించారు. సుమారు రెండుగంటల పాటు ఇన్ పేషెంట్లుగా ఉన్న రోగుల వద్దకు వెళ్లి అన్ని వార్డులు కలయ తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో డయాలసిస్ యూనిట్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ రవిబాబు నాయక్, ఆస్పత్రి సూపరింటెండెంట్ రాంప్రసాద్, ఆర్ఎంవో సోమరాజుదొర, సేఈపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, నూకల రంగారావులు పాల్గొన్నారు.



# కన్నులపండుగగా రామయ్య కల్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం గురువారం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.


**విలేకరులు కావలెను**

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : కూసుమంచి, తిరుమలాయపాలెం, వైరా టౌన్, ఏన్కూరు, ఖమ్మం టౌన్, అర్బన్, క్రైం, వ్యవసాయం,

భద్రాద్రి కొత్తగూడెం : సుజాతనగర్, మణుగూరు రూరల్,

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364